
కాకినాడ నగరంలో నిర్వహించిన రోడ్‌షోలో అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈనాడు తూర్పుగోదావరి

ఆదివారం 27 ఆగస్టు 2017 16 పేజీలు

సుందర నగరంగా కాకినాడ అభివృద్ధి

- 48 డివిజన్లలో గెలిపిస్తే ప్రగతిలో స్పీడు పెంచుతాం
- కాపులకు ఇచ్చిన హామీ నెరవేర్చుతా
- కాకినాడ రోడ్‌షోలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- అరాచకాలు సృష్టించాలని వైకాపా నేతలు ప్రయత్నిస్తున్నారని ధ్వజం
- దోపిడీదారులకు ఓటు అడిగే హక్కులేదని స్పష్టీకరణ

ఈనాడు, కాకినాడ

కాకినాడలో 48 డివిజన్లలో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. అభివృద్ధిలో గేరు మార్చి స్పీడు పెంచుతామని చెప్పారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారానికి శనివారం విచ్చేసిన ముఖ్యమంత్రి పలు ప్రాంతాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడను ఆకర్షణీయ నగరంగా అభివృద్ధి చేసే వరకు వదిలిపెట్టేది లేదన్నారు. హరియాణాలో ఓ స్వామీజీ ఉదంతాన్ని ఉటంకిస్తూ ఇక్కడ కూడా వైకాపా నేతలు అలాంటి అరాచక చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. తుని సంఘటన అందులో భాగమేనన్నారు. క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే నేతలు పిల్లల జీవితాలను నాశనం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న కాకినాడలో వైకాపాకు అవకాశం ఇస్తే మరో పులివెందులగా మారుతుందన్నారు. నంద్యాలలో ప్రజలు అభివృద్ధికి ఓటేశారంటూ కాకినాడ వాసులు అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన, ప్రశాంతత, ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించే ప్రభుత్వానికి అండగా నిలుస్తారో..? లేక నేరాలు, అరాచకాలు, గొడవలు, కబ్జాలు, ఉన్మాద చర్యలకు పాల్పడే వారికి అవకాశం ఇస్తారో ఆలోచించుకోవాలన్నారు. కాపుల గురించి గత ప్రభుత్వాలు కనీసం పట్టించుకోలేదన్నారు. తాను ఎన్నికల ప్రణాళికలో ఈ అంశాన్ని చేర్చానని తెలిపారు. కాపులకు రూ. 1000 కోట్లు ఇచ్చామని వివరించారు. మరికొన్ని రోజుల్లో మంజునాథ కమిషన్ నివేదిక వస్తుందని తెలిపారు. నివేదిక రాగానే పార్లమెంటుకు పంపి కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ఇటీవల కాపు నేతలు తనను కలిసి రాజకీయ రిజర్వేషన్లు వద్దని, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారని తెలిపారు. కాపుల రిజర్వేషన్లపై జగన్ కనీసం (మిగతా 7లో)



కాకినాడ నగరం భానుగుడి కూడలిలో శనివారం రాత్రి నిర్వహించిన రోడ్‌షోకు హాజరైన జనం, (అంతరచిత్రం) ప్రసంగిస్తున్న చంద్రబాబు

నేటితో ప్రచారం సమాప్తం

చివరి రోజు చంద్రబాబు, జగన్, రఘువీరారెడ్డి రోడ్‌షోలు

ఈనాడు, కాకినాడ

కాకినాడ నగరపాలక ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రం అయిదు గంటలతో ముగుస్తుంది. దీంతో ప్రధాన పార్టీలు ప్రచారాన్ని ఉద్ధృతం చేశాయి. తెదేపా తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్‌షో నిర్వహించగా ఇతర ముఖ్య నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. వైకాపా అభ్యర్థులకు మద్దతుగా పార్టీ శాసనసభ్యురాలు రోజా రోడ్‌షో నిర్వహించారు. భాజపా తరఫున పార్టీ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరి రెండో రోజూ ప్రచారాన్ని చేపట్టారు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు కాకినాడకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కార్యకర్తలు బైకుల ర్యాలీతో స్వాగతం పలికారు. రాత్రి 9.45 వరకు సీఎం రోడ్‌షో నిర్వహించారు. అంతకు ముందు ఉదయం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు తెలుగు దేశం పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు. తెదేపా రెబల్స్‌లో ఎన్నికలబరిలో ఉన్న అభ్యర్థులను రోడ్‌షోల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు (మిగతా 7లో)


41వ డివిజన్ భాజపా అభ్యర్థి తరఫున ప్రచారం చేస్తున్న పురందేశ్వరి


కాకినాడలో వైకాపా ఎమ్మెల్యే రోజా రోడ్‌షో



వినాయక చవితి వేడుకల్లో భాగంగా రాజమహేంద్రవరంలోని పుష్కరఘాట్ వద్ద 21,116 కలశాలతో రూపుదిద్దుకున్న గణనాథుడు -16లో

అందరివాడికి ఆత్మీయ సత్కారం 3లో

హరితాంధ్రప్రదేశ్ నిర్మాణంలో పాలుపంచుకోవాలి -16లో

ఈనాడు క్లాసిఫైడ్స్ 2, 11, 12 పేజీలలో

EENADU CLASSIFIEDS

THE EENADU WAY CLASSIFIEDS

INDEX

BUSINESS SERVICES

BUSINESS OFFER

పార్టనర్స్ కావలెను. Rjy, Kkdలో మార్బుల్స్, గ్రానైట్స్, శానిటరీ మరియు మాడ్యులర్ కిచెన్స్ వ్యాపారం నందు 10 లక్షలు ఆపైన పెట్టుబడి పెట్టగల వ్యాపార భాగస్వాములు కావలెను. ✆ 93932 99666, రాజమండ్రి.

షేర్ మార్కెట్: నాలెడ్జ్: షేర్స్, ఫ్యూచర్స్, ఆప్షన్స్, కరెన్సీ, కమొడిటీస్ 10 రోజులలో ట్రైనింగ్ ఇవ్వబడును. Fundamental & Technical Analysis Material ఇవ్వబడును. ఫీజు: 1500/- Opportunity for New Franchisees. సంప్రు శ్రీమన్నారాయణ కన్సల్టెన్సీ. ✆ 9440190971.

పేపర్ ప్లేట్, పేపర్ గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టు ద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ఎవరికైన బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 99511 33331, భీమవరం.

EDUCATION

D.Ed సీట్లు కలవు. Last Chance D.Ed పాత బ్యాచ్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. అతి తక్కువ (కౌన్సిలింగ్ ఫీజు), వివరాలకు: M.V.R. మాంటిస్సోరి D.Ed కాలేజ్, అత్తిలి: కాంటాక్ట్ నెంబర్స్: 94410 92044, 99086 60445.

REAL ESTATE

COMMERCIAL BUILDING FOR SALE
G+4, 570 Sq yds
DABAGARDENS
Visakhapatnam
98499 41666

FLAT FOR SALE

రాజమండ్రి, మోరంపూడి జంక్షన్‌కి దగ్గరలో చైతన్య IPL స్కూల్ ప్రక్కన అన్ని సదుపాయాలతో 100% వాస్తు, 100% లోన్, ప్రధానమంత్రి సబ్సిడీ స్కీమ్ వర్తించే 2BHK (గ్రూప్ హౌస్) ఫ్లాట్స్ తక్కువ ధరలకే అమ్మకం. Cont: 80747 36018, 72880 64399.

LAND FOR SALE

32 ఎ॥ కిన్నో ఆరేంజ్ తోట డైలీ ఫాం షెడ్ (50) ఫాం హౌస్, వర్కర్ క్వార్టర్స్, 2 బావులు, కాలువ ఫెన్సింగ్, కరెంట్, రోడ్డు కలవు. NH 44 నుండి 12 KM, జోగులాంబ గద్వాల జిల్లా నుండి 7 KM, Cell 9949789172, 9885904363.

PLOT FOR SALE

Smart City Vizagలో Mainroads ఆనుకొని VUDA ఇళ్ల స్థలాలు కలవు. లోన్ సౌకర్యం కలదు. ✆ 9703174980, 8125983136.

253 Sqyds సువర్ణభూమి గేటెడ్ కమ్యూనిటి దివాన్‌చెరువు రాజమండ్రి నో బ్రోకర్స్ Ph: 9966885246, 9182188459.

వినాయకచవితి సందర్భంగా మా దగ్గర ప్లాట్ కొన్నవారికి 1/4 Kg. వినాయకుడి వెండి విగ్రహం ఇవ్వబడును. GSL మెడికల్ కాలేజీ ఎదురుగా DTCP అప్రూవల్ ప్లాట్స్ కేవలం 50 వేలకే బుకింగ్. 90% లోన్ సదుపాయం. ✆ 81436 33335, Rjy.

TOLET

Rjy మోరంపూడి జంక్షన్ దగ్గర గణేష్‌నగర్‌లో అన్ని వసతులతో 4 BHK N/E ఫేసింగ్ ఉద్యోగస్తులకు కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 99897 69150, 97051 70511.

AGRIBUSINESS

అత్యంత లేటెస్ట్ బహువార్షిక పశుగ్రాస విత్తనం (జర్మన్ గ్రాస్) కలదు. Contact Cell: 98494 83246.

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

AUTOMOTIVE

మీ కారు అమ్మాలనుకుంటున్నారా అయితే దానికి సరైన ధర ఇవ్వగలము మరియు ఎక్చేంజ్ కూడా చేస్తాము. మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా ✆ 9866319454

VEHICLES FOR SALE

Crystal White Verna Car 1.6 CRDI SX BSIV 2011 Model in good condition is for sale (AP05 BV 0777). Cont: 93460-78003.

రవితేజ కార్స్. 12 వెర్నా, 11 i20, 12 హోండా సిటీ, 10 i10, 07 ఇన్నోవా, 07 శాంత్రో కార్లు అమ్మకం. T.V.S. ఫైనాన్స్ సౌకర్యం. రాజమండ్రి, ✆ 99126 36701.

88, 2002 మోడల్ మారుతి-800, శాంత్రో-07, స్విఫ్ట్-12, డిజైర్-14, ఆల్టో-09, ఇన్నోవా-13, మాంజ్య-10, రిట్జ్-11 అమ్మకం. రాజమండ్రి, ✆ 93469 41939.

CAR FOR SALE
2014-August
Nissan Sunny
Top end New Model Car done about 50,000 Kms in excellent condition with new tyres for sale.
91777 66366, 93971 14414

AUTO FINANCE

HDFC Bank Car Loans Up to 100% on New & Used Takeover from other Banks with Extra Cash Loan upto 7.5 Lacs. ✆ 9948315677.

BUSINESS SERVICES

సోనామసూరి బియ్యం (Long Grain) పారాబాయల్డ్ -5% నూకలు - నెలకు 600 టన్నులు 6 నెలలోగా సప్లై చేయగలవారు సంప్రదించండి. E-mail: panarolls@gmail.com

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Bitcoin & Forex Trading Good Investment Plans Done By in Your Account Only Monthly Returns (100% Security) ✆ 8074404163.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

ELBEX Couriers National/ International/ Cargo Franchises are available in E.G.Dt. (Low Cost). Contact: 96421 94242, 98484 81899. e-mail: ap.eastgodavarisf@elbex.co.in

Wanted Investor for a Plastic Recycling & Product Design Company. Genuine People Contact: 91829 69576.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్ర యోజన ధర: 299 ✆ 9908703866

శ్రీశైల ఆయుర్వేద ఫార్మశీ వారిచే ఆయుర్వేద వైద్యం మరియు క్లినిక్‌లు పెట్టుకొనుటకు ఆసక్తిగలవారు అన్ని మండలాల నుండి సంప్రు ✆ 78935 85777, 79952 28616.

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసి. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాం. No Charges 09791195576, 09790852975

MLM లీడర్స్‌కు శుభవార్త. కేవలం రూ. 1200/-తో అద్భుత వ్యాపార అవకాశం. ప్రతిరోజు అపరిమితంగా సంపాదించుకొనే అవకాశం. సంప్రు ✆ 91105 80059.

తారాజువ్వాలు తయారు చేసేవారికి ప్లాస్టిక్ జువ్వాలు సప్లైయ్ చేయబడును. హోల్‌సేల్ రేట్లకే అమ్మబడును. స్టాక్ రెడీగా ఉన్నది కావాల్సిన వారు సంప్రదించండి. ✆ 81219 96061.

శ్రీ లక్ష్మీగణపతి కుటీరపరిశ్రమ. మావద్ద ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు హైడ్రాలిక్ & హ్యాండ్ మౌల్డింగ్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. Rjy, ✆ 99487 76472.(నో ఛార్జెస్)

MLM Hyper Market 2000 కు పైగా ఉత్పత్తులు కలిగిన ప్రముఖ ఇండియన్ FMCG MLM పబ్లిక్ లిమిటెడ్ కంపెనీకి ప్రచారం చేయుటకు లీడర్స్ & ఫ్రాంఛైజీస్ కావలెను. అద్భుతమైన ఆదాయం. ✆ 72073 95894.

మీరు మెడికల్ షాపు పెట్టుకొనుటకు కావలసిన B.ఫార్మశి సర్టిఫికెట్ మావద్ద ఉన్నది కావలసినవారు సంప్రదించండి. Cont. Cell: 73960 62766, 92475 36135.

కాకినాడలో Idea 4G పోస్ట్ పెయిడ్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. టెలికామ్ రంగం వారికి ప్రాధాన్యత. Satya, Cont. Cell: 98481 03401.

కష్టనష్టాల నుండి సుఖలాభాలు పొందే అద్భుతమైన వ్యాపారం కోసం సంప్ర: అభిమాని అసోసియేట్స్, ✆ 96764 56769, 89858 49525.

SMALLSCALE INDUSTRIESకు కావలసిన మెషిన్లు, సబ్సిడి సమాచారం, Project Reports లభించును. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 94904 71441.

Wanted
Branded Stores For top e-Commerce Company, Low investment and best Margins.
More Details
9704432222

FOR SALE

రాజమండ్రిలో అన్ని సదుపాయాలతో మంచి రన్నింగ్‌లో ఉన్న బాయ్స్ హాస్టల్ అమ్మకానికి కలదు. (తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందగలరు). ✆ 97054 09678.

FURNITURE

MDF కబోర్డ్స్ చేయబడును, MDF ఫ్రేమ్, MDF డోర్‌తో అ॥ 220 రూ., టేక్ ఫ్రేమ్ MDF డోర్‌తో అ॥ 260 రూ., ప్లేవుడ్ సన్‌గ్లాస్‌తో & MDF ఇంపోర్టెడ్ మోడల్‌తో మీ ఇంటివద్ద చేయబడును. ✆ 90301 94852.

XEROX

జిరాక్స్: IR-3035, 3235, 3245, 3530, 3300 జిరాక్స్ మెషిన్లు సర్వీస్ చేయబడును & లామినేషన్ మిషన్లు రిపేరు చేయబడును. N.శేషు, కాకినాడ, ✆ 92466 95595.

PACKERS & MOVERS

★★ BABU PACKERS ★★★ Prfsnl Household Movers IBA Apr. 1000 Brnchs. 98481 42466, 93969 67656, 2346285, Kkd ★★★

RAGHAVENDRA PACKERS & MOVERS. Household Goods & Office Shiftings. Govt. Regd., All over India. ✆ 78422 11999, 85008 82905, 0884-2382905.

Anjali Packers & Movers. Specialist: Household Packing & Shiftings. Near Swapna Theatre, Kkd, ✆ 98480 60888, 95533 60888, 95534 60888.

SRISAI PACKERS & Movers Household Packers & Movers all Over India Loading, Unloading. Ph: 0883-6663378, 6664120, 98495 20155, Rjy.

Redefining Quality in Moving
Hassle free Shifting
Packing & Shifting Services to all over India
MADALA PACKERS & MOVERS
www.madalapackersandmovers.com
98481 32726, 0884-2361542

WEBSITES

WEBSITE @ 449/- only unlimited Space Static & Dynamic Websites Online Payment, Bulk SMS www.webdaada.in ✆ 7989084592.

BUILDING & CONSTRUCTION

WATER PROOFING

100% వాటర్‌ప్రూఫింగ్ త్రిపుర Leak Lock works L&T, GMR టెక్నిషియన్స్‌చే బాత్‌రూమ్ లీక్స్, స్లాబ్స్, వాటర్‌ట్యాంక్ లీక్స్ చెమ్మలు రాకుండా అన్నిరకాల లీకేజీలు చేయబడును. ✆ 90001 00578.

మిలియన్ వేస్ వాటర్ ప్రూఫింగ్: స్లాబులు, వాటర్ ట్యాంక్స్, వాల్‌క్రాక్స్, బాత్‌రూమ్‌లు పగలగొట్టకుండా L&T టెక్నీషియన్స్ ఆధ్వర్యంలో చెమ్మ నివారణకై. ✆ 88852 95989.

BEAUTY / PERSONAL CARE

ఉచిత బ్యూటీ కోర్సు నేర్పించబడును మరియు డిప్లొమా బ్యూటీ కోర్సు, డిప్లొమా ఇన్ "స్పా థెరపి" కోర్సు నేర్పబడును. బ్యూటీ ప్లానెట్, రాజమండ్రి, ✆ 98498 55186.

COMPUTER

డోర్ స్టెప్ కంప్యూటర్ సర్వీస్ AMC సర్వీసెస్ డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్, ప్రింటర్స్, న్యూ & ఓల్డ్ సిస్టమ్స్ అమ్మబడును. శ్రీ గణపతి సిస్టమ్స్, దానవాయిపేట, Rjy. Cont: 95507 88899.

COMPUTER EDUCATION

Tally.ERP9 with GST
SALES, TRAINING
TALLY AUTHORISED CERTIFIED PARTNER
- 3★★★Certified Partner
- 18 Years of Experience
- Tally ERP9 with GST Real Support
- Training giving on Original Tally ERP9 Software

GLOBAL SOFT, RJY
Ph: 9032101999
9848487789

EDUCATION

డైరెక్ట్ 10th, ఇంటర్, డిగ్రీ, PG, సింగిల్ సిట్టింగ్, B.Tech, M.Tech, Diploma, B.Ed, Ag. B.Sc., M.Phil, Eligible for all Govt. Jobs, UGC, AICT Approved University. GSM IT Pvt. Ltd., Kakinada, Rjy, @ 99631 53884, 80748 69534.

కాకినాడ, తెలుగు, ఇంగ్లిష్ టైపింగ్ మరియు కంప్యూటర్ ఫండమెంటల్స్ మీ ఇంటివద్దకే వచ్చి నేర్పబడును. డేటా ఎంట్రీ వర్క్ చేయబడును. Cont. Cell: 95539 33957.

SPOKEN ENGLISH

ఛాలెంజ్! ప్రజ్ఞలో చేరిన తర్వాత ఇంగ్లీష్ మాట్లాడలేకపోతే మనీ వాపస్. ఆంధ్రాలో ఎక్కడాలేని విధంగా English Fluency ఆడియో & వీడియో ల్యాబ్. గణేష్‌చౌక్, Rjy, ✆ 95500 66894. 28-8-2017న న్యూ బ్యాచ్ ప్రారంభం.

COACHING CENTRES

PRO కావలెను. కారుణ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైర్ & సేఫ్టీ మేనేజ్‌మెంట్. అడ్మిషన్స్‌కై సంప్రదించండి: ✆ 73869 66789 AMP.

HOME TUTIONS

డిప్లొమో, బి.టెక్ (ఆల్ సబ్జెక్ట్స్), ఇంటర్ (NEET, AIEEE), స్పోకెన్ ఇంగ్లీష్, టాలీ, DCA హేండ్‌రైటింగ్, అబాకస్ అకాడమీ ఆఫ్ ఇంగ్లీష్, రాజమండ్రి 92472 46181.

DISTANCE EDUCATION

ONE ATTEMPT/ 10th, Inter, Degree/ PG, BA, B.Com., B.Sc., MA, M.Com., M.Sc., MBA, Diploma, B.Tech. V.V.Academy, Rjy. ✆ 0883 2480135, 81212 19635.

JOB TRAINING

నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత కంప్యూటర్ కోర్స్‌లో (Hardware / Animation)లో శిక్షణ ఇచ్చి, వసతి & ఉపాధి కల్పించును. ✆ 7337333631, 9177102555.

FOOD & RESTAURANT

ఫోన్ కొట్టు... పార్శిల్ పట్టు... నిన్న హైదరాబాద్ ధమ్ బిర్యాని, నేడు గుంటూరు నేతి చికెన్ & మటన్ & వెజ్ బిర్యాని, బిర్యానితోపాటు గ్రేవి, కలియా, గోంగూర, స్వచ్ఛమైన పెరుగు చెట్నీ మా స్పెషల్. ✆ 7780 320 857, 798 166 168 7.

మదురమ్ జున్ను అమ్మబడును
ఫస్ట్ మురిపాలుతో తయారు చేయబడిన జున్ను టేస్టులో నో ఎడ్జస్ట్ రుచిగా ఉంటేనే పేమెంట్ చెయ్యండి. మేము ఇచ్చే క్వాలిటీ బాగోలేకిచో పేమెంట్ వాపసు చెయ్యబడును. రాజమండ్రి లోకల్‌లో ప్రతీ ఒక్కరికీ డోర్‌డెలివరీ చెయ్యబడును. జిల్లా అంతటా మినీ పాల డెయిరీ వారు /స్వీట్ స్టాల్స్ వారు ఆర్డర్స్ కొరకు సంప్రదించగలరు.
❁ ప్రత్యేక కౌంటర్ సేల్స్ పాయింట్స్, జున్ను అమ్ముటకు సొంత వాహనం కల్గినవార్కి కమీషన్/జీతం పద్ధతిన ఇవ్వబడును. దూర ప్రాంతాలకు స్పెషల్ ప్యాకింగ్ ద్వారా డోర్ డెలివరీ చేయబడును.
❁ వివాహాది శుభకార్యములకు, అన్ని ఫంక్షన్‌లకు ప్రత్యేక ప్యాకేజీలు కలవు.
Cell: 95022 39685

FURNITURE & FURNISHING

FURNITURE FOR SALE

కాకినాడలో మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న రెస్టారెంట్ ఫర్నీచర్ (కొత్తవి) మరియు కిచెన్ ఎక్విప్‌మెంట్ అమ్మకమునకు కలదు. ✆ 95815 35677.

HEALTH CARE

AYURVEDIC

కాకినాడలో అమృత ఆయుర్వేదం అనువంశికనందు అన్ని రకముల వ్యాధులకు చికిత్స చేయబడును & మా వద్ద ఆయుర్వేద వనమూలికలు లభించును. ✆ 98662 82059.

HOMEOPATHY

AIDS/HIV
HIV పేషెంట్లకు శుభవార్త!
హోమియో వైద్యంలో HIV పేషెంట్ల కొరకు కొత్త మందు వచ్చింది. ఈ మందు వలన ఇమ్యూనిటీ పవర్ పెరిగి CD4 కౌంట్ బాగా పెరిగి, వైరల్‌లోడ్ బాగా తగ్గి వ్యాధి నివారణ జరుగుతుంది.
డా॥ చీగటి చంద్రశేఖరరావు BHMS
ప్రముఖ హోమియో వైద్యులు
98480 25564

YOGA & MEDITATION

తపస్వి యోగా సెంటర్, భానుగుడి, కాకినాడ. జనరల్ యోగా, వెయిట్‌లాస్, యోగాథెరపీ, Yoga Home tution సదుపాయం కలదు. ✆ 94931 60984, 89787 34642.

HOME NEEDS

MOSQUITO SCREENS

దోమలు రాకుండా అల్యూమినియం ఫ్రేమ్‌తో S.S.మెస్‌తో డోర్స్ & విండోస్, వాల్ పేపర్స్ అన్నిరకాల బ్లేడ్స్ చేయబడును. Cell: 98668 33457, Rjy.

PEST CONTROL

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

మీ నుదుటరాత చదవబడును. మార్గాలు చూచించబడును. అన్ని సమస్యలకు పరిష్కారం. మీ పని అయినతరువాతే ఫీజు. Contact Cell: 99080 12172.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

కనకదుర్గా ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96402 82233, 97054 72233.

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్ని రకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

శ్రీ సౌత్ ఇండియా గ్రూప్ ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ సర్వీస్. చివరి దశలో ఉన్న పేషెంట్సను మా హోమ్‌లో జాయినింగ్ లేదా అటెండర్‌లను మీ ఇంటికి పంపబడును. రాజమండ్రి. ✆ 7730 888 377.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

కాకినాడ పరిసర ప్రాంతాలలో స్థలములు అమ్మాలన్నా, కొనాలన్నా వెంటనే సంప్రదించవలెను మరియు ఆఫీస్‌లో లేడీ టెలికాలర్ కావలెను. ✆ 83339 53524.

Vizagలో ఇళ్ళు/ స్థలాలు/ షాపులు కొనాలన్నా/ అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా/ తీసుకోవాలన్నా, కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియల్ వర్క్స్ కొరకు సంప్రు @ Sunil ✆ 9676756777.

రాజమండ్రి మరియు పరిసర ప్రాంతాలలో స్థలములు, పొలములు, ఇళ్లు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా వెంటనే సంప్ర: 98665 36699, 94418 96789.

హయత్‌నగర్ మం॥లో &వనస్థలిపురం నందు ప్లాట్లు కొనబడును. శ్రీదేవిక రియల్‌ఎస్టేట్స్, కుంట్లూరుto నాగోల్‌రోడ్, హయత్‌నగర్. తంగిరాల చంటి. ✆ 9393568043, 9951879117.

బెంగుళూరు, హైదరాబాద్, అమరావతి, విశాఖపట్నం, కాకినాడలలో ఇండ్లస్థలములు, భూములు, ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Cont: 91779 62330.

FLAT FOR SALE

Gannavaram, Vijayawada, Sai Constructions, 2BHK, Dlx Flats Ready to Occupy, CRDA Approval 100% Vastu, Gated-Comm, Clny ✆ 9866721519/ 8341975487

1700 Sft, 3 BHK Flats for Sale East & West Facing Sasikant Nagar, Near RTO Office, Kakinada. Contact: ✆ 77021 28666.

FLATS FOR Sale (2 & 3 B/R) Ready to Occupy at Vijayasai Residency, Rama Krishna Nagar, APP Mills Society Buildings, Rajahmundry. ✆ 96400 11000, 96768 86000.

E/F 3 B/R Flats Ist & 4th Floors, Great Quality, 1600 Sft, 58 Sq.Yds in Credence Pinnacle, All Bank Colony, JK Gardens, Rjy, ✆ 91333 44570.

రాజమండ్రి, A.V.A.రోడ్డుకి దగ్గరలో 2 B/R, 3 B/R ఈస్ట్ ఫేసింగ్/ వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Cell: 92933 39999, 81432 22277.

భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ దగ్గరలో 2 B/R ఫ్లాట్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్ లోను అన్ని సౌకర్యాలతో అమ్మకం. ✆ 99999 44555.

రాజమండ్రి ఆర్యాపురం మధ్యవీధి చివర అపూర్వ ఎన్‌క్లేవ్‌లో 4వ ఫ్లోర్ W/F, 2 BHK న్యూ ఫ్లాట్ అమ్మకం. రెడీ టు ఆక్యుపై సంప్ర: సెల్: 99497 30749.

రాజమండ్రి – కోరుకొండ రోడ్, SBI బిల్డింగ్, వీరభద్ర హైట్స్‌లో N/F, 2వ ఫ్లోర్ (302), ఫర్నిషింగ్, లిఫ్ట్, కార్ పార్కింగ్ గల 2 BHK ఫ్లాట్ అమ్మకం. రెడీ టు ఆక్యుపై. ✆ 80748 89131.

కాకినాడ, రాజేంద్రనగర్‌లో 2 B/R న్యూ ఫ్లాట్, నార్త్ ఫేసింగ్, Ready to Occupy, 900 Sft. అమ్మకమునకు కలదు. Cont: 94939 53683.

కాకినాడ, చీడిగ, షణ్ముక అపార్ట్‌మెంట్స్ 4వ ఫ్లోర్‌లో 2 BHK (N/F) 840 చ॥అ॥ డీలక్స్ ఫ్లాట్ (లిఫ్ట్) అమ్మకం. సెల్: 70320 88039, 95059 46285.

మంగళగిరి – తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర న్యూలగ్జరీ 2, 3 బెడ్‌రూమ్ ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో చ॥అ॥ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

కాకినాడ, దుర్గా విద్యుత్‌నగర్ రోడ్‌లో డోర్ నెం.70-7-66/7ఎ, శ్రీరామ్ రెసిడెన్సీ 1వ ఫ్లోర్‌లో 2BHK (E/F) 1030 చ॥అ॥ ఫ్లాట్, పైప్డ్ గ్యాస్, కార్ పార్కింగ్, జనరేటర్ సౌకర్యాలతో అమ్మకం. సెల్: 98494 31481.

RJY, A.V.A.రోడ్, జయశ్రీ గార్డెన్స్ 4వ వీధి దిలీప్ ఆప్టికల్స్ ప్రక్కవీధిలో E/F 900 Sft. 2 BHK ఫ్లాట్స్ ఫర్ సేల్. లిఫ్ట్, కార్ పార్కింగ్, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 79890 27757, 89777 47775.

రాజమండ్రి, RTO ఆఫీస్ దగ్గర SB మోటార్స్ వెనుక గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 3BHK E/F లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకమునకు కలదు. సెల్: 92467 83399.

RJY, మోరంపూడి జంక్షన్‌కు 2 Km దూరంలో బొర్లపూడి కళ్యాణ మండపం వద్ద హరిణి కన్‌స్ట్రక్షన్స్ అపార్ట్‌మెంట్‌లో 3 BHK, E/F, N/F, S/F డీలక్స్ ఫ్లాట్స్ (PoP, కప్‌బోర్డ్స్, గ్రానైట్ గుమ్మాలు, UPVC విండోస్, లిఫ్ట్, జనరేటర్, కార్ పార్కింగ్‌తో) అమ్మకం. (రెడీ టు ఆక్యుపై). 95503 76871.

MORE CLASSIFIEDS ON PAGE NO. 11, 12

అందరివాడికి ఆత్మీయ సత్కారం



ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత శనివారం తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ముప్పవరపు వెంకయ్యనాయుడికి రాజధాని వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఊరూవాడా ఏకమై.. చిన్నాపెద్దా కలిసి వచ్చి.. కరతాళధ్వనులతో ఆయన రాకను వేడుకగా నిర్వహించారు. దారి పొడవునా.. విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. చేతులలోని జాతీయ పతాకాలను ఊపుతూ జేజేలు పలికారు. వెంకయ్య అందరికీ అభివాదం చేస్తూ గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో కలసి ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకు సాగారు.

– ఈనాడు, అమరావతి



సచివాలయం వద్ద జరిగిన సత్కార సభలో వెంకయ్యనాయుడుకి ఆశీర్వచనాలు అందిస్తున్న తితిదే వేదపండితులు



విమానాశ్రయంలో వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజనా చౌదరి, సభాపతి కోడెల శివప్రసాదరావు



గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబులతో ఉపరాష్ట్రపతి వెంకయ్య ముచ్చట్లు



విమానాశ్రయం నుంచి ప్రదర్శనగా వెళుతున్న వెంకయ్య



మోదీ మాస్క్‌తో అభిమాని



గన్నవరం నుంచి విజయవాడ వరకు జాతీయపతాక రెపరెపలు



ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం..

ఉప రాష్ట్రపతి ర్యాలీ గన్నవారం విమానాశ్రయం నుంచి ప్రారంభమైంది. పాఠశాల విద్యార్థులు ఉదయం 8గంటలకే రహదారుల పైకి చేరుకున్నారు. క్రమశిక్షణతో మెలిగి.. రహదారికి పక్కగా వరుసగా నిలబడ్డారు. విమానాశ్రయం వీఐపీ ద్వారం వద్ద నుంచి ప్రారంభించి.. స్వాగత ఏర్పాట్లు అట్టహాసంగా చేశారు. వందలాది కళాకారులు నృత్యాలు, విచిత్ర వేషధారణలు, విన్యాసాలు, ప్రదర్శనలతో ఉపరాష్ట్రపతిని ఆహ్వానించారు. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కళాకారులు పగటి వేషాలు, జానపద, గరగ నృత్యాలు, పులివేషాలు, గిరిజన కొమ్ము నృత్యాలు, తప్పెటగుళ్ళు, డ్రాగన్లతో ప్రదర్శనలను దారి పొడుగునా ఏర్పాటు చేశారు. గ్రామీణ డప్పు వాయిద్య కళాకారులు, కోలాట కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రారంభంలో సెయింట్ జాన్స్ విద్యార్థులు తమ బ్యాండ్‌తో ఆకట్టుకున్నారు. బందరు రోడ్డులో సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు తమ బ్యాండ్‌తో అదరగొట్టారు. ఇలాగే దారిలో విద్యార్థులు ఎక్కడికక్కడ ఉత్సాహంగా స్వాగత వేడుకల్లో పాల్గొన్నారు.



ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచిన గిరిజన యువతులు

దారి పొడవునా జేజేలు

గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రారంభమైన ర్యాలీ నెమ్మదిగా.. సాగుతూ ముందుకెళ్లింది. 23 కిలోమీటర్ల మేర విద్యార్థులు, ప్రజలు, నాయకులు ఉండడంతో అందరినీ పలకరిస్తూ.. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకుసాగారు. దీంతో విమానాశ్రయం వద్ద ఉదయం 9.20 నిమిషాలకు ప్రారంభమైన ర్యాలీ.. విజయవాడ ప్రకాశం బ్యారేజీ సమీపంలో ఉన్న శనీశ్వరాలయం వద్దకు చేరుకునే సరికి రెండు గంటలకు పైగా సమయం పట్టింది. జాతీయ రహదారి మీదుగా సాగిన ర్యాలీ రామవరప్పాడు చౌరస్తా, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం, రమేష్ ఆసుపత్రి మీదుగా బెంజిసర్కిల్‌కు చేరుకుంది. అక్కడి నుంచి బందరు రోడ్డులోనికి ప్రవేశించి.. ఇందిరాగాంధీ స్టేడియం, స్వరాజ్యమైదానం, పోలీస్ కంట్రోల్‌రూం ముందున్న పైవంతెన మీదుగా.. మున్సిపల్ కార్పొరేషన్ ముందునుంచి సాగింది. బెంజిసర్కిల్ వద్ద భారీగా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కత్తి, కర్రసాముతో పాటూ అన్ని రకాల కళాకారులు తమ ప్రదర్శనలతో స్వాగతం పలికారు. మధ్యలో అక్కడక్కడా వాహనాన్ని ఆపి.. స్థానిక నాయకులు వెంకయ్యనాయుడిని సత్కరించారు. ప్రకాశం బ్యారేజీ వద్ద తెదేపా, భాజపా నాయకులు స్వాగతం పలికారు. అక్కడితో.. ఓపెన్‌టాప్ స్వాగత ర్యాలీ ముగిసింది. అనంతరం వెలగపూడి సచివాలయం చేరుకున్న వెంకయ్యకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పౌర సన్మానం చేశారు. కార్యక్రమంలో గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాకినాడ నగరం



వైద్యులను ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు, మంత్రి రాఘవరావు

నిన్నటి రైతు బజారు ధరలు

టమోటా-40, వంకాయలు-24, బెండకాయలు-26, బీరకాయలు-24, దొండకాయలు-26, కాకరకాయలు-16, పచ్చిమిరప-32,48 క్యాబేజీ-32, క్యారెట్-40,50, బీట్‌రూట్-26, చిక్కుడు-72 ,గోరుచిక్కుడు-26, దోసకాయ-14, ఆనపకాయ-15,12 ఉల్లి-21,20, బంగాళాదుంపలు-11,15, అల్లం-60, 50.

సంఘ సేవకులను ఆదరించండి

కాకినాడ నగరం: తెదేపా సంఘ సేవకులకు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పించిందని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు అన్నారు. నగరంలోని 30వ డివిజన్ నుంచి తెదేపా కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీచేస్తోన్న ప్రముఖ సంఘసేవకుడు బాదం బాలకృష్ణకు మద్దతుగా శనివారం మంత్రి రాఘవరావు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ప్రచారం నిర్వహించారు. దేవాలయం వీధిలో పలు దుకాణాలు, ఆస్పత్రులను సందర్శించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలకృష్ణ లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా పనిచేసి ఎన్నోసేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తుచేశారు.

ఎన్నికలు ఏకపక్షమే

కాకినాడలో ఈనెల 29న జరగనున్న నగరపాలక సంస్థ ఎన్నికలు ఏకపక్షంగా జరగనున్నాయని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు (ఉమ) అన్నారు. స్థానిక సంతచెరువు 34వ డివిజన్ తెదేపా ఎన్నికల కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితాలు తెదేపాకు అనుకూలంగా ఉన్నందున ప్రతిపక్షనేత జగన్ జ్వరం సాకుతో ఇంట్లోనే పడుకున్నారని ఆయన ఆరోపించారు. సమావేశంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.





నాగమల్లితోట కూడలిలో సీఎం రోడ్‌షోలో జనం, చంద్రబాబుతో మాట్లాడుతున్న 40వ డివిజన్ అభ్యర్థి శివప్రసన్న



సీఎంకు స్వాగతం పలుకుతున్న చినరాజప్ప, తోట నరసింహం

చంద్రబాబు పర్యటన... శ్రేణుల్లో ఉత్సాహం

నాగమల్లితోట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. శనివారం 47, 49, 50 డివిజన్లకు నాగమల్లితోట, 1, 2, 3 డివిజన్లకు గోడారిగుంటలో ప్రజలనుద్దేశించి సీఎం ప్రసంగించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన హాస్య నటుడు వేణుమాధవ్‌తో ఫొటోలు దిగేందుకు స్థానికులు పోటీపడ్డారు. 1వ డివిజన్ నుంచి తెదేపా అభ్యర్థి పేరాబత్తుల లోవబాబు, 2వ డివిజన్ కాలా సత్తిబాబు, 3వ డివిజన్ గుత్తుల అచ్చియమ్మ, 49వ డివిజన్ పాలిక ఉషారాణి, 50వ డివిజన్ అభ్యర్థి పలివెల త్రిమూర్తులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో పాదయాత్రగా సీఎం సభకు వచ్చారు. తెదేపా సీనియర్ నాయకుడు గుణ్ణం చంద్రమౌళి ఆధ్వర్యంలో సుమారు 500 ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు.

సమస్యలపై సీఎం చొరవ తీసుకున్నారు: ఎమ్మెల్యే

కాకినాడ నగరం: సీఎం చంద్రబాబు కాకినాడ సమస్యల పట్ల చొరవ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. సీఎం ప్రచార సభల్లో శనివారం ఆయన మాట్లాడుతూ చిరకాలంగా ఉన్న డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించేదుకు సామర్లకోట వద్ద 10 ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. పందుల సమస్య పరిష్కారానికి గ్రామీణంలో ఐదెకరాలను కేటాయించేందుకు సీఎం చర్యలు తీసుకున్నారన్నారు. త్వరలోనే నగరవాసులకు పందుల సమస్య ఉండదన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు మూడో వంతెనను చంద్రబాబు మంజూరు చేశారని వనమాడి తెలిపారు.

నిజమైన సేవకులకే ఓటు వేయండి

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో నిజమైన సేవకులకు ఓటు వేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నారాయణ్ సుబ్బారావు హార్టీకర్ 42వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసీసీ ప్రధాన కార్యదర్శులు గిడుగు రుద్రరాజు, జంగా గౌతమ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గోలి రవి తదితరులు పాల్గొన్నారు.

తెదేపా-భాజపాలకు మద్దతు

గత కొన్నేళ్లుగా చేసిన పోరాటాల ఫలితంగా ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని నిరుపేద హక్కుల పోరాట సమితి(ఎన్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఏడిద వరప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక శాంతిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేదలను ఆదుకోవటానికి తెదేపా ప్రభుత్వం, సీఎం చంద్రబాబు అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.



మంత్రులు ప్రత్తిపాటి, పితాని ఆధ్వర్యంలో తెదేపాలో చేరిన 50వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి

తెదేపాలోకి స్వతంత్ర అభ్యర్థి

సర్పవరంజంక్షన్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మూడేళ్లుగా స్మార్ట్‌సిటీ కాకినాడను కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నారు. తెదేపా, భాజపా అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించి అభివృద్ధికి సహకరించాలని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నగర ప్రజలను కోరారు. శుక్రవారం కాకినాడ అర్బన్ 50వ డివిజన్ గైగోలుపాడులో స్వతంత్ర అభ్యర్థి చింతపల్లి చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే అనంతలక్ష్మితో కలిసి మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, పితాని సత్యనారాయణలు తెదేపాలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ మూడేళ్లలో కాకినాడ నగరంలో రహదారులు, భూగర్భ మురుగు కాలువలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది. వచ్చే రెండేళ్లలో పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ చైతన్యరాజు, బోళ్ల కృష్ణమోహన్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్‌గౌడ్, కర్రి గోపాలకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైకాపాకు వ్యతిరేకంగా రోడ్లు ఊడుస్తూ ప్రచారం చేస్తున్న మాలమహానాడు కార్యకర్తలు



వైకాపాలో ఒక సామాజిక వర్గానికే ప్రాధాన్యం

కాకినాడ నగరం: దళిత వ్యతిరేకి జగన్ పార్టీని కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఓడించాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు దనరాశి శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రేచర్లపేటలో వైకాపాకు ఓట్లేయ వద్దంటూ మాలమహానాడు కార్యకర్తలు రోడ్లను చీపుర్లతో శుభ్రం చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ ఎస్సీ ఓట్లతో ప్రతిపక్ష హోదా సాధించిన వైకాపా ఎమ్మెల్సీ పదవుల భర్తీలో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరోపించారు. కీలకమైన పీఏసీ (పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ) ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడి పదవులను సైతం ఆయన సొంత సామాజిక వర్గీయులకే కట్టబెట్టుకున్నారని ఆరోపించారు. పార్టీలో కూడా రోజారెడ్డి, విజయసాయిరెడ్డి, చెవిరెడ్డి, కరుణాకరరెడ్డి వంటి నేతల హవానే సాగుతోందని, దళితులకు సముచిత స్థానంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు బి.అచ్చారావు, ఎ.జార్జి, చక్రవర్తి, దాసరి నాగేశ్వరరావు, గొల్లపల్లి గోపి, నక్కా నాగరాజు, చెల్లూరి చంటి, తూరకపూడి నాగు, గొడుగు రమణ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు

సీపీఐ, స్వతంత్రులకు సీపీఎం మద్దతు

గాంధీనగర్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 8,9 డివిజన్లలో పోటీచేస్తున్న సీపీఐ అభ్యర్థులకు అలాగే 34, 35, 37, 43, 47 డివిజన్లలో స్వతంత్రులకు, 2, 20వ డివిజన్‌లో పోటీలో ఉన్న సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు దడాల సుబ్బారావు, జిల్లా కార్యదర్శి దువ్వా శేషబాబ్జిలు శనివారం విస్తృత ప్రచారం చేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా-భాజపా కూటమిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి పలివెల వీరబాబు, శ్రీనివాసు, అజయ్‌కుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించారు.



సీఎం రోడ్‌షోలో అభిమానుల ద్విచక్ర వాహన ర్యాలీ



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న హాస్యనటుడు వేణుమాధవ్



కాకినాడ డెయిరీ ఫారం కూడలిలో చంద్రబాబు రోడ్ షోకు జెండాలతో కార్యకర్తలు

చలనచిత్రాలు **తిరుమల** - అర్జున్‌రెడ్డి, **వీర్‌కమల్**- జయజానకి నాయక, **ఆనంద్**- అర్జున్‌రెడ్డి, **అంజని** - ఆనందోబ్రహ్మ, **సంగీత్**- లై, **గీత్**- జెంటిల్‌మెన్(హిందీ), **దేవీస్క్రీన్ I**- నేనే రాజు నేనే మంత్రి, **దేవీస్క్రీన్ 2**- ఫిదా, **దేవీస్క్రీన్ 3**- వివేకం, **శ్రీప్రియ**- వివిపి-2, **పద్మప్రియ** - వివేకం, **సిఅండ్‌సి I**- జయ జానకి నాయక, **సిఅండ్‌సి 2**- ఆనందోబ్రహ్మ, **లక్ష్మి** - వివేకం, **మయూరి** - వివిపి-2, **సత్యగౌరి** - పెర్ఫ్యూమ్ గర్ల్.

కాకినాడ నగరం


జగన్నాథపురం వెంకటేశ్వర ఆలయం వద్ద..


భావన్నారాయణ ఆలయం సెంటర్ వద్ద...


అంతనరేవు వద్ద...


పేరాజుపేటలో వినాయకుడు

మహా గణపతిః మనసా స్మరామి

గాంధీనగర్, న్యూస్‌టుడే: విఘ్నాలను తొలగించే ఆది దేవుడికి నగరవాసులు ప్రణమిల్లారు... తమ విఘ్నాలు తొలగించి విజయాలు చేకూర్చాలని పూజలు నిర్వహించారు. ఏటా గణపతి ఉత్సవాలు నగరంలో వైభవోపేతంగా నిర్వహిస్తుంటే... ఈసారి కార్పొరేషన్ ఎన్నికల కోలాహలం ఉత్సవాలకు మరింత వన్నె తెచ్చింది. వినాయక చవితి వేడుకలను తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించగా దీనికి సినీ నటుడు వేణుమాధవ్ హాజరయ్యారు. రాష్ట్ర హోంమంత్రి చినరాజప్ప పూజలో పాల్గొన్నారు. 41వ డివిజన్‌లో వినాయక చవితి వేడుకల్లో కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరి పాల్గొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలు, రోడ్లు, సందుల్లో సైతం వినాయక పందిళ్లు ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహిస్తుండగా, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వారికి చందాలు ఇచ్చి, ప్రసాదాలు పంపిణీకి ఏర్పాట్లు చేశారు. జగన్నాథపురం నాగరాజుపేటలో 18 అడుగుల మట్టి వినాయకుడి విగ్రహం ఆకట్టుకుంది. 30వ డివిజన్‌లో నవధాన్యాలతో ఏర్పాటు చేసిన 18 అడుగుల వినాయక విగ్రహం ఆకర్షణగా మారింది. పద్మనాభ ఫంక్షన్ హాలులో వైఎస్ఆర్ పార్టీ నాయకులు వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెండి మకర తోరణం అందజేత...

దేవాలయం వీధిలో గల లక్ష్మీగణపతి స్వామి ఆలయానికి వైభవ్ జ్యూవెలర్స్, కాకినాడ శుక్రవారం వినాయక చవితి సందర్భంగా వెండి మకర తోరణాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులకు బ్రాంచి మేనేజర్ బి.రాజేంద్రబాబు చేతుల మీదుగా అందజేశారు. కిలో రెండు వందల గ్రాముల బరువుగల మకర తోరణాన్ని చెన్నైలోని హ్యాండీక్రాఫ్ట్ నిపుణులతో తయారు చేయించామన్నారు.


చర్చిస్క్వేర్ సెంటర్ యూత్ ఆధ్వర్యంలో...


సింధూర గణపతిగా భోగిగణపతి


జగన్నాథపురం నారాయణపేటలో 18 అడుగుల మట్టి విగ్రహం


మెయిన్‌రోడ్ కళామందిర్ వద్ద...


కొవ్వూరు రోడ్‌లో...

అలరించిన వీణానాదం

గాంధీనగర్, న్యూస్‌టుడే: శ్రీరామ సమాజం ఆధ్వర్యంలో 123వ గణపతి నవరాత్రి మహోత్సవాలను శుక్రవారం సూర్యకళామందిరంలో ప్రారంభించారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం 5.30 గంటలకు రాయవరపు బద్రీ విశాలాక్షి వీణానాద కచేరి జరిగింది. త్యాగరాజ స్వామి కీర్తనలను కల్యాణీ రాగంలో వీణపై పలికింపజేశారు. అనంతరం బెంగళూరుకు చెందిన అంజలీ శ్రీరామ్ గాత్ర సంగీత కచేరి జరిగింది.

రైలు బోగీలో మృతదేహం

కాకినాడ క్రైం: కాకినాడ పోర్టు రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న తిరుపతి పాసింజరు రైలులో గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహాన్ని గుర్తించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. శుక్రవారం తిరుపతి నుంచి వచ్చి కాకినాడలో ఆగిన పాసింజరులో ఓ వృద్ధురాలు మృతి చెంది ఉండటాన్ని బోగీని శుభ్రం చేసే సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి సంబంధీకులు ఉంటే 83285 80990 నంబరులో సంప్రదించాలని రైల్వే పోలీసులు కోరారు.

మొక్కలు నాటడం బాధ్యత

జగన్నాథపురం, న్యూస్‌టుడే: ప్రతీ విద్యార్థి బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటాలని ఎంఎస్ఎన్ ఛార్టీసు ఈవో నీలకంఠం అన్నారు. విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో శనివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయుడు రమణమూర్తి పాల్గొన్నారు. సుమారు 300 మొక్కలు నాటించారు.

డేరాబాబా అనుచరుల హింస ఖండనీయం

భానుగుడిసెంటర్: పంజాబ్, హరియాణ రాష్ట్రాల్లో జరుగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు శాంతిర్యాలీ శనివారం నిర్వహించారు. డేరాబాబాను కోర్టు దోషిగా ప్రకటించటంతో ఆయన అనుచరులు విధ్వంసకాండకు దిగడం చాలా దారుణమని కళాశాలల కోఆర్డినేటర్ బీఈవీఎల్‌నాయుడు అన్నారు.

డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి

కాలువపై మూత లేకే దుర్ఘటన

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: కాకినాడ ఆనందభారతి మైదానం వెనుక ఉన్న మురుగునీటి కాలువలో పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు... కాకినాడ రామకృష్ణారావు పేట నీలాపువారి వీధికి చెందిన బొల్లింకల ఎర్రయ్యరెడ్డి ప్లంబర్‌గా పనిచేసేవాడు. శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ఎర్రయ్యరెడ్డి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అలా వెళ్లిన అతను అర్ధరాత్రి గడిచినా ఇంటికి తిరిగి చేరలేదు. ఆందోళనపడ్డ కుటుంబసభ్యులు రాత్రి నుంచి ఉదయం వరకు పలు చోట్ల గాలించారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఆనంద భారతి మైదానం వెనుక మురుగునీటికాలువలో మృతదేహాన్ని స్థానిక దుకాణదారులు గుర్తించి మృతుడి చిన్నకుమారుడికి సమాచారం ఇచ్చారు. పరుగున వచ్చిన కుటుంబ సభ్యులు కాలువలో విగత జీవిగా పడి ఉన్న ఎర్రయ్యరెడ్డిని చూసి బోరున విలపించారు. భారీ కాలువ కావడం, పైన ఎటువంటి సిమెంటు మూతలను ఏర్పాటు చేయకపోవడం ప్రమాదానికి కారణమైందని స్థానికులు వాపోయారు. సిమెంటు మూతలు ఏర్పాటు చేయాలంటూ నగరపాలక సంస్థ కమిషనర్‌కు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని ఆ ప్రాంతపు నేత నీలాపు సూర్యనారాయణరెడ్డి తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన నగర పాలక సంస్థ అధికారులు ఘటనకు బాధ్యత వహించాలని, మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.


ఎర్రయ్యరెడ్డి మృతదేహం

బెల్టు దుకాణాలపై కేసులు

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాకినాడ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్-2(నార్త్) పరిధిలో 22 మద్యం గొలుసు దుకాణాలపై కేసులు నమోదుచేసి, 22మందిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ పి.శ్రీనివాస్ శనివారం తెలిపారు. దాడుల్లో 57.25లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, అలాగే నిర్ణీత సమయం పాటించని మూడు దుకాణాలు, నిబంధనలు పాటించని ఒక మద్యం దుకాణంపై కేసు నమోదు చేశామన్నారు.

140 కిలోల గంజాయి పట్టివేత

రాజవొమ్మంగి: ఎర్రంపాడు కూడలి వద్ద శనివారం వాహనాల తనిఖీల్లో రూ 2.80 లక్షల విలువైన 140 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ వెంకట త్రినాథ్ చెప్పిన వివరాల ప్రకారం.. విశాఖపట్నం జిల్లాకు చెందిన ఎస్.జగన్నాథం, కె.రాముతోపాటు ఇద్దరు మైనర్లు రెండు వాహనాల్లో విశాఖ జిల్లా నుంచి గంజాయి తరలిస్తుండగా మార్గం మధ్యలో ఎర్రంపాడు కూడలి వద్ద పట్టుకుని రెండు వాహనాలను, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని కోర్టుకు, ఇద్దరు మైనర్లను జువనైల్ కోర్టుకు తరలించామని సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రవికుమార్, ఏఎస్సై సత్యనారాయణ, హెచ్‌సీ ప్రసాద్, స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి వంశీ, వీఆర్వో మహాలక్ష్మి పాల్గొన్నారు.

చిప్ డిజైన్‌తో విప్లవాత్మక మార్పులు

భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే: జేఎన్టీయూకే ప్రాంగణం అలూమ్ని ఆడిటోరియంలో అడ్వాన్స్‌స్ ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ అనే అంశంపై జాతీయస్థాయి కార్యశాల శనివారం జరిగింది. ఈ సందర్భంగా రెక్టార్ బి.ప్రభాకరరావు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కారణంగా రేడియాలోలు, టీవీలకు బదులు డిజిటల్ టీవీ, స్మార్ట్‌టీవీ, స్మార్ట్‌ఫోన్‌లు ప్రపంచాన్ని శాసిస్తున్నాయన్నారు. ఈ రంగంలో విద్యార్థులు ఎప్పటికప్పుడు పరిశోధనలు జరపాలన్నారు. రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు మాట్లాడుతూ చిప్ డిజైన్ డెవలప్‌మెంట్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని, ఆధునిక మానవుడికి ఎలక్ట్రానిక్స్ నిత్యం సవాళ్లను కలుగజేస్తుందన్నారు. ఐఎస్‌టీ డైరెక్టర్ కె.సత్యప్రసాద్ మాట్లాడుతూ చర్చాగోష్టుల్లో పాల్గొనటం వల్ల విద్యార్థులు, అధ్యాపకుల విషయ పరిజ్ఞానం విస్తరిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జీవీఆర్ ప్రసాదరాజు, విభాగాధిపతి కె.పద్మప్రియ, ఎన్.బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈష).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూప చిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్)** – ప్రాన్స్ తెంపుర & యెకిసొబ్బ చికెన్ నూడుల్స్, **ఉ.9.30: గోరుముద్దలు** – టమాటో కోకోనట్ సూప్, **ఉ.11.00: బాబాయ్ హోటల్** – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, **ఉ.11.30: సూపర్ చెఫ్** - దొండకాయ చట్నీ & అవకాడో చపాతీ రోల్, **మ.12.00, రా.8:30: సూపర్ భీమ్** - గేమ్‌షో, **మ.1.00: అతిథి** - ఇంటింటి నేస్తం, **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా చెఫ్** - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, **మ.2.45: పదండి విందుకు** – ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్** – సఫేద్ చికెన్, **మ.3.30: మా ఊరి రుచులు** – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, **సా.5.00: స్నాక్స్** – బ్రెడ్ దహీ వడ, **రా.7.00: మమ్మీస్ కిచెన్** – జొన్న దోస, **రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్)** – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో** – అవకాడో క్రీప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది? సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **ప్రసన్న గణపతి సిద్దూ దేవాలయం, ఓమాహా, అమెరికా,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది?** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

SVBC TTD – **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణో త్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV – **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Z తెలుగు – **ఉదయం:** 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: **అఆ,** మధ్యాహ్నం: 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: **డోర,** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్- ఇంటర్నేషనల్- 2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

maa – **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/ం సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

GEMINI – **ఉదయం:** 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

STAR MOVIES – ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **మధ్యాహ్నం:**01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, **సాయంత్రం:** 05-08 సూసైడ్ స్క్వాడ్, **రాత్రి:** 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

HBO – ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడ్‌గాస్కర్, మధ్యాహ్నం: 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

WB – ఉదయం: 06-00 స్టార్‌డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

Z CINEMA – ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, మధ్యాహ్నం: 02-31 వివాహ్, సాయంత్రం: 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

పాడి పశువుల్లో ఈసుడు రోగం-నివారణ



బ్రూసెల్లోసిస్ వ్యాధినే ఈసుడు రోగం లేక అకాల ప్రసవం అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధి పశువుల నుండి మనుషులకు కూడా వ్యాప్తి చెందే సాంక్రమిక వ్యాధి. 'బ్రూసెల్లా' అను బాక్టీరియా తక్కువ వాతావరణ ఉష్ణోగ్రత మరియు అపరిశుభ్రమైన పరిస్థితులలో వృద్ధి చెంది ఈ బ్రూసెల్లోసిస్ వ్యాధిని కలిగిస్తుంది. ఈ వ్యాధి పాడి పశువులు, గొర్రెలు, మేకలు పందులలో కూడా సంక్రమించడం ద్వారా పాడి పరిశ్రమ, మాంస పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయి. మనుషులకు సంబంధించినంత వరకు బ్రూసిల్లోసిస్ వ్యాధి ముఖ్యంగా జంతువులతో వృత్తిపరమైన సంబంధాలు కలిగిన పశువైద్యులు, పశువైద్య సిబ్బంది, జీవాల పెంపకందార్లు, పాడి రైతులు, మాంస పరీక్ష చేసేవారికి, పాలు మరియు మాంస పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు సంక్రమించే అవకాశం ఉంది. కనుక బ్రూసెల్లోసిస్ వ్యాధి పట్ల తగిన అవగాహన కలిగి నివారణ చర్యలు పాటించాల్సిన అవసరం ఉంది.

వ్యాధి వ్యాప్తి చెందే విధానం: వ్యాధిగ్రస్తమైన పశువుల గర్భకోశం నుండి స్రవించే ద్రవాలు, చీము ద్వారా బాక్టీరియా ఇతర పశువులకు, మనుషులకు వ్యాప్తి చెందుతుంది. బ్యాక్టీరియాతో కలుషితమైన మేత మేయడం, నీరు త్రాగడం వలన, వ్యాధిగ్రస్తమైన మగ పశువు వీర్యాన్ని గర్భధారణకు వినియోగించటం వలన కూడా పశువులు వ్యాధిగ్రస్తమవుతాయి. ఇలా వ్యాధిగ్రస్తమైన పశువుల పాలు, వెన్న, మాంసం ఉత్పత్తుల వినియోగం వలన మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధి బారిన పడతారు.

వ్యాధి లక్షణాలు: చూడి పశువులు 5-9 నెలల చూడి దశల్లో ఈసుకు పోవడం జరుగుతుంది. మాయ వేయకపోవడం, గర్భాశయ సంబంధమైన వ్యాధులు కలగడం జరుగుతుంది. పశువు ఈసుకు పోయిన తర్వాత 10-13 రోజుల వరకు మానం నుండి దుర్వాసనతో కూడిన మట్టు (చిక్కటి ద్రవం) పడుతుంటుంది. పశువులు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో బాధపడతాయి. కీళ్ళవాపులు, నొప్పులు, మగ పశువుల్లో వృషణాల వాపు, వంధ్యత్వానికి గురి కావడం జరుగుతుంది.

★ మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురైనప్పుడు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో పాటు కీళ్ళ వాపులు, నొప్పులతో బాధపడతారు. రాత్రివేళ చెమటలు పట్టడం, దగ్గు, శ్వాస కష్టమవడం గమనించవచ్చు. పురుషులలో వృషణాల వాపు, వంధ్యత్వం సంక్రమించే అవకాశం ఉంది. వ్యాధిగ్రస్త స్త్రీలలో గర్భస్రావం జరుగుతుంది.

నివారణ చర్యలు: 4 నుండి 8 నెలల వయస్సు గల గేదె దూడలన్నింటికీ 'బ్రూసెల్లా' వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. పశువుల పాకలను ముఖ్యంగా చూడి పశువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధిగ్రస్త పశువును గుర్తించిన వెంటనే మంద నుండి వేరు చేసి పశువైద్యుని సంప్రదించి చికిత్స చేయించాలి. వ్యాధి నయం కాక కోలుకోని పశువులను శాశ్వతంగా మంద నుండి తొలగించాలి. పశువు ఈసుకుని పోయినప్పుడు దాని పిండాన్ని కాల్చివేయాలి. బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురి కాకుండా మనుషులకు టీకాలు లేవు. కనుక పశువులలో వ్యాధినివారణ తోనే మనుషులలో వ్యాధిని అరికట్టవచ్చు.

– **కె.బాలబ్రహ్మం,** పశువైద్యులు, చిట్టేడు, నెల్లూరు జిల్లా.

వరి పంటకు జీవన ఎరువులు

జీవన ఎరువులు అనగా భూమిలో సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్లను సమకూర్చే సూక్ష్మజీవుల సముదాయం. వీటి వాడకం ద్వారా నేలలో సూక్ష్మజీవుల స్థాయి పెంచుకొని, ఎరువులపై ఖర్చు తగ్గించుకోవచ్చు.

నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువు అజోస్పైరిల్లమ్: ఈ మధ్యకాలంలో దీని ప్రాముఖ్యత అధికంగా గుర్తించటం జరిగింది. ఈ బాక్టీరియా మొక్క వేర్ల చుట్టూ పెరుగుతూ అవకాశమున్న చోట మొక్కల వేళ్ల లోనికి చొరబడి జీవించటం వలన స్థిరీకరించబడిన నత్రజని మొక్కకు నేరుగా అందుతుంది.

★ 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్‌ను 80-100 కిలోల సేంద్రియ ఎరువుతో కలిపి ఒక ఎకరం పొలంలో విత్తనం క్రింద పడేలా వేసుకోవాలి. నాట్లు వేసే సమయంలో 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్ కలిపిన ద్రావణంలో వరి నారును ముంచి నాటుకోవచ్చు. ఎకరాకు 250 నుండి 500 మి.లీ. ద్రవ రూప జీవన ఎరువును 10 కిలోల పశువుల ఎరువుతో కలిపి దమ్ము సమయంలో పొలంలో వేసుకోవాలి.

– **కిల్లి లక్ష్మణ్,** ఏరువాక కేంద్రం, విజయనగరం

సుందర నగరంగా కాకినాడ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి) ఆ పార్టీ మ్యానిఫెస్టోలో కూడా పెట్టకుండా ఇప్పుడు వచ్చి ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. కాపులకు ఇచ్చిన హామీని నెరవేర్చి తీరుతానని చంద్రబాబు స్పష్టం చేశారు.

అభివృద్ధికి కట్టుబడిఉన్నాం

కాకినాడ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నగరంలో చేపట్టనున్న ముఖ్య పనులను వివరించారు. వచ్చే ఏడాదికి రూ.230 కోట్లతో ప్రతి ఇంటికీ నీటి వసతి కల్పిస్తామన్నారు. గుడా ఏర్పాటు వల్ల కాకినాడ, రాజమహేంద్రవరం నగరాలు అద్భుతంగా ప్రగతి సాధిస్తాయని వివరించారు. దేశంలో ఇలాంటి సౌకర్యాలు ఉన్న ప్రాంతం లేదన్నారు. గతంలో మున్సిపల్ ఎన్నికల కోసం పెద్దగా వచ్చే వాడిని కాదని, ప్రస్తుతం ప్రజలకు మంచి చెప్పాలనే వచ్చానన్నారు. నగరంలో పందులు, కుక్కల బెడద లేకుండా చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతం పారిశ్రామిక ప్రగతి కోసం ఇప్పుడున్న పోర్టుతో పాటు మరో పోర్టు వస్తుందని తెలియజేశారు. బీచ్ రోడ్డు ఏర్పాటు కాబోతుందన్నారు. సెజ్, పెట్రో కెమికల్ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నట్లు వివరించారు.

స్మార్ట్‌సిటీ కింద డ్రైన్లు, తాగునీరు, రోడ్ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. కాకినాడ-పుదుచ్చేరి మధ్య బకింగ్‌హాం కాలువ పునరుద్ధరణతో కాకినాడకు పూర్వ వైభవం వస్తుందన్నారు. కాకినాడలో తన సర్వేలో నాలుగు సమస్యలు చెప్పారని వివరించారు. 2019 నాటికి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్లను విస్తరించి సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అభివృద్ధికి అడ్డుపడే వారిని ప్రజలు తరిమికొట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

పెద్ద మనసుతో సహకరించండి

ఈ ఎన్నికల్లో కొన్ని కులాలకు న్యాయం జరగలేదని తన దృష్టికి వచ్చిందంటూ వారికి తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. ఇక్కడ ఉండే నేతల అవగాహన లోపం, సమాచారం లేక పోవడం వల్ల ఇలాంటి సంఘటన జరిగిందన్నారు. పెద్ద మనసుతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం కష్టించి పనిచేసే వారికి తన తొలి ప్రాధానం ఉంటుందన్నారు. నేతలకు విశ్వసనీయత ఉండాలంటూ ప్రతిపక్ష నేత ఎంత తిట్టినా ప్రజల కోసం భరిస్తున్నానన్నారు. వైకాపా గురించి మాట్లాడాలంటేనే బాధగా ఉందంటూ అన్నింటికీ అడ్డుపడడమే వారి నైజం అని విమర్శించారు.

కబ్జా భూములు వెనక్కి తీసుకుంటాం

కాకినాడలో భూకబ్జాలకు పాల్పడిన వారిని వదిలి పెట్టేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. కబ్జా అయిన భూములను తిరిగి వెనక్కి తీసుకుంటామన్నారు. కబ్జాకు గురైన పేదల ఇళ్ల స్థలాలు తిరిగి వారికి ఇప్పిస్తామని తెలిపారు. ధనవంతుల ఇళ్లతో సమానంగా పేదల ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. దోపిడీదారులకు ఓటు అడిగే హక్కులేదన్నారు. వైసీపీకి ఒక్క ఓటు వేసినా అదిపాముకు పాలుపోసినట్లేనన్నారు. వైకాపా అభివృద్ధిలో పోటీపడలేక కులమత, ప్రాంత విద్వేషాలను రెచ్చగొడుతోందని ధ్వజమెత్తారు. పట్టణ ప్రాంతాల్లో రౌడీలు ఉంటే తోక కట్‌చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

అభివృద్ధికి పట్టం కట్టాలి : హరిబాబు

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ కాకినాడలో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. సైకిల్, కమలం గుర్తులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నాగమల్లి తోట కూడలి నుంచి ప్రారంభమైన రోడ్‌షో గుడారిగుంట, డైరీఫాం, బాలాజీచెరువు, భానుగుడి సెంటర్ మీదుగా అయిదు గంటల పాటు సాగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు యనమల రామకృష్ణుడు, చినరాజప్ప, నారాయణ, మాణిక్యాలరావు, సిద్దా రాఘవరావు, కొల్లు రవీంద్ర, ప్రత్తిపాటి పుల్లారావు, అయ్యన్నపాత్రుడు, పితాని సత్యనారాయణ, కళా వెంకట్రావ్, ఎంపీలు తోట నరసింహం, మురళీమోహన్, ఎమ్మెల్యేలు కొండబాబు, పిల్లి అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటితో ప్రచారం సమాప్తం

(మొదటి పేజీ తరువాయి) హెచ్చరించారు. తక్షణం ఎన్నికల బరి నుంచి తప్పుకొని పార్టీ అభ్యర్థుల కోసం పనిచేయాలని ఆయన కోరారు. భాజపా అభ్యర్థులకు మద్దతుగా పురందేశ్వరి 9వ డివిజన్‌లో ప్రచారం చేశారు. వైకాపా తరపున పార్టీ నాయకురాలు రోజా 10 డివిజన్లలో పర్యటించారు. వైకాపా అధినేత వై.ఎస్.జగన్ ఆదివారం కాకినాడలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తారు. ఉదయం 10.30 గంటలకు అన్నంఘాటీ సెంటర్ నుంచి ఆయన రోడ్‌షో నిర్వహిస్తారు. కాంగ్రెస్ పార్టీ తరపున పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆదివారం 17 డివిజన్లలో పర్యటించనున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు శనివారం 47వ డివిజన్‌లో ప్రచారాన్ని నిర్వహించారు.

తెదేపా రెబల్ అభ్యర్థులపై వేటు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెదేపా రెబల్ అభ్యర్థులుగా పోటీలో ఉన్న పలువురిని సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. పార్టీ బలపరచిన అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీచేస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు తెలిపారు. 9వ డివిజన్ నుంచి సీకోటి అప్పలకొండ, 36వ డివిజన్ నుంచి సత్యంశెట్టి ఆదిలక్ష్మి, కొటికలపూడి నాగమల్లిక 5వ డివిజన్ నుంచి బుర్రా గంగాభవాని, దేవు ఉమామహేశ్వరి, బత్తుల గంగాభవానీలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాంబాబు తెలిపారు.

28న యోగా ఎంపికలు

భానుగుడిసెంటర్ (కాకినాడ), : జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా క్రీడా మైదానంలో యోగా ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సంఘ కార్యదర్శి జి.నాగేంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్, వెటరన్ విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను ఎంపికచేసి సెప్టెంబరు 9 నుంచి 11 వరకు చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు నాగేంద్ర తెలిపారు.

ఎంఆర్ టీకాల్లో జిల్లా ప్రథమ స్థానం

డీఎంహెచ్‌వో చంద్రయ్య వెల్లడి

శంఖవరం, న్యూస్‌టుడే : ఎంఆర్ టీకాలు వేయడంలో తూర్పుగోదావరి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కె.చంద్రయ్య తెలిపారు. శంఖవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆసుపత్రి అభివృద్ధి ఛైర్మన్ పడాల సత్యనారాయణతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిది నెలలు నుంచి 15 సంవత్సరాలు వయస్సు కలిగిన చిన్నారులకు ఎంఆర్ టీకాలను వేసేందుకు 11,38,968 మందిని లక్ష్యంగా చేసుకుని 12 రోజుల్లో 11,09,074 మందికి టీకాలను వేశామన్నారు. తద్వారా 97 శాతం లక్ష్యాన్ని అధిగమించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించామన్నారు. అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శంఖవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దంత వైద్యురాలిని, ఒక వైద్యుడిని నియమించాలని, హోమియోపతి వైద్యుడిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి రాజకుమారి, వైద్యులు రాజేష్, ఎంపీహెచ్ఈవో భాస్కర్, ఎంపీహెచ్ఎస్ పి.ఎస్.ఎన్.మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.




వైద్యులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో చంద్రయ్య

పోలీసుల కళ్లు కప్పి.. నదిలోకి దూకి!

మామిడికుదురు, న్యూస్‌టుడే: మామిడికుదురు మండలంలోని బి.దొడ్డవరానికి చెందిన ద్వారా సతీష్ (19) అనే యువకుడు శనివారం రాత్రి గ్రామంలో పోలీసుల కళ్లు కప్పి సమీపంలో ఉన్న నదిలోకి దూకి గల్లంతైనట్లు స్థానికులు పేర్కొన్నారు. ఇటీవలే ఆయనకు వివాహం జరిగింది. ఆయనపై భార్య కట్నం వేధింపులు కేసు పెట్టిన నేపథ్యంలో పోలీసులు ఆ దిశగా విచారణ చేస్తున్నారు. గ్రామంలోని మేనమామ ఇంట్లో ఉన్న ఆమె దుస్తులను తిరిగి ఇవ్వడానికి అక్కడికి వెళ్లినప్పుడు ఈ సంఘటన జరిగింది. యువకుడు నదిలో దూకినట్లు సమాచారం అందడంతో రాజోలు అగ్నిమాపక దళం సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. జి.వెంకటేశ్వరరావు తెలిపారు.







ప్రజలకు చంద్రబాబు అభివాదం



సీఎం కోసం నాగమల్లితోట వద్ద ప్రజల నిరీక్షణ

అభివృద్ధి చెబుతూ... ఆకట్టుకుంటూ...

ఉత్సాహంగా సీఎం చంద్రబాబు ప్రచారం



చంద్రబాబును చూడాలని...

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల వేళ సీఎం చంద్రబాబు ప్రసంగం శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. నగరానికి చేసిన అభివృద్ధి చెబుతూ... రాబోయే రోజుల్లో జరిగే అభివృద్ధి వివరిస్తూ... ప్రజలను ఆకట్టుకుంటూ ముందుకు సాగారు. పలు కూడళ్లలో జరిగిన ప్రచారం మధ్యాహ్నం నుంచి రాత్రి పొద్దుపోయేదాకా అదే ఉత్సాహంతో సాగింది. నగర ప్రజలు ఆలోచించి మంచి పాలకులను ఎన్నుకోవాలని, తెదేపా మంచి వ్యక్తులకే కార్పొరేటర్ అభ్యర్థులుగా అవకాశమిచ్చిందన్నారు.

రాష్ట్రంలోనే కాకినాడ సుందర నగరమని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రశాంతతకు మారు పేరుగా ఉన్న కాకినాడ చండీఘర్, పాండిచ్చేరి తరువాత అంతటి ప్రణాళికాబద్ధమైన నగరమన్నారు. ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి పలు ప్రాంతాలలో జరిగిన రోడ్‌షోలలో మాట్లాడారు. ఇటీవల నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో వైకాపా అధినేత జగన్ నంద్యాలను పులివెందుల చేస్తానని అంటే అక్కడి ప్రజలు వద్దని తిరస్కరించారన్నారు. కాకినాడ వచ్చి ఈ ప్రాంతాన్ని కూడా పులివెందులుగా మారుస్తానంటాడంటూ చమత్కరించారు. హత్యలు, రౌడీయిజానికి మారు పేరుగా మార్చిన పులివెందుల మాకొద్దని ఆయన అన్నారు. నీ ఒక్కడితోనే భయపడుతున్నారని, అంతా వస్తే కాకినాడ జనం పారిపోతారంటూ చంద్రబాబు చమత్కరించారు. అవసరమైతే పులివెందులనే కాకినాడగా మారుస్తానని చంద్రబాబు అన్నారు. వాస్తవానికి పులివెందుల ప్రజలు మంచివారన్నారు. వైఎస్ కుటుంబం వల్లే ఆ ప్రాంతానికి చెడ్డపేరొచ్చిందని ఆయన అన్నారు.



ఆ బాబును చూడాలని ఈ బాబు..

- నగరాన్ని రూ.1200 కోట్ల ఆకర్షణీయ పథకంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చంద్రబాబు తెలిపారు.
- ముంపు సమస్య నివారణకు రూ.460 కోట్లతో కాలువలను ఆధునీకీకరిస్తామన్నారు.
- ఎట్రోకారిడార్ వస్తోందని, యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయన్నారు.
- తాగునీటికి రూ.260 కోట్లు, రోడ్లకు రూ.300 కోట్లు ఖర్చుచేయనున్నట్లు తెలిపారు.
- నగరంలో ప్రతీ ఒక్కరికీ సొంతింటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని సీఎం అన్నారు. ఇంటి జాగా ఉంటే రుణం ఇస్తామన్నారు. లేనిపక్షంలో కాలనీలుగా ఇళ్లు కట్టిస్తామన్నారు. నగరంలో 34 వేల మందికి ఇళ్లు కావాలని లెక్కతేలిందన్నారు. వీరిలో 13,500 మందికి జాగా లేదన్నారు. ఏడీబీ రోడ్డులో 150 ఎకరాల స్థలాన్ని చూశామని చంద్రబాబు తెలిపారు. ఆ స్థలంలో ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పర్యటన సాగిందిలా..

- సీఎం చంద్రబాబు సాయంత్రం 4.30 గంటలకు నాగమల్లి కూడలి చేరుకుని సుమారు గంటపాటు మాట్లాడారు.
- సాయంత్రం 5.30 గంటలకు గొడారిగుంట చేరుకున్నారు. అక్కడ 6.15 గంటల వరకూ ఉపన్యసించారు.
- డెయిరీ ఫారం సెంటర్‌కు సాయంత్రం 6.30 గంటలకు చేరుకున్నారు. అక్కడ 45 నిమిషాలు మాట్లాడారు.
- బాలాజీ చెరువు సెంటర్‌కు వెళుతూ సాంబమూర్తినగర్ ఆర్వోబీ వద్ద కొద్దిసేపు ఆగి ప్రజలకు అభివాదం చేశారు.
- రాత్రి 7.45 గంటలకు బాలాజీ చెరువు సెంటర్‌కు చేరుకున్నారు. 8.30గంటల వరకూ చంద్రబాబు ఉపన్యసించారు.
- రాత్రి 8.45 గంటలకు భానుగుడి సెంటర్‌లో రోడ్డు షోలో పాల్గొన్నారు. అక్కడ 15 నిమిషాల పాటు ఉపన్యసించారు.
- అక్కడ నుంచి ఏడీబీ రోడ్డులోని లక్ష్మీపరిణయ హాల్లో బస చేసేందుకు రాత్రి 10 గంటలకు వెళ్లారు.
- సీఎం రోడ్‌షోలో వాహనంపై చివరి వరకూ ఎంపీ తోట నరసింహం, జిల్లా తెదేపా అధ్యక్షుడు నామన రాంబాబు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు ఉన్నారు.
- గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి నాగమల్లి జంక్షన్ నుంచి గొడారిగుంట వరకూ రోడ్‌షోలో ఉన్నారు.
- గోడారిగుంట నుంచి పర్యటన ముగిసేవరకు నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు సీఎం వాహనంలో ఉన్నారు.
- నాగమల్లితోట జంక్షన్ వద్ద సీఎం చంద్రబాబుకు ఎంపీ తోట నరసింహం, కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మితో పాటు ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, బుచ్చయ్యచౌదరి, భాస్కర రామారావు, తదితరులు స్వాగతం పలికారు.
- నాగమల్లితోట వద్ద జరిగిన కార్యక్రమంలో సినీ నటుడు వేణుమాధవ్ పాల్గొని ప్రత్యేకాకర్షణగా నిలిచారు.
- రోడ్‌లో షోలో కాకినాడ ఎంపీ తోట నరసింహం సభాధ్యక్షుడిగా వ్యవహరించారు.
- బాలాజీచెరువు రోడ్‌షో వద్ద మంత్రి సిద్ధారాఘవరావు, ఎమ్మెల్యేలు లలితకుమారి, నిమ్మల రామానాయుడు, అనిత, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకరావు పాల్గొన్నారు.



సీఎం చిత్రాన్ని ట్యాబ్‌లో బంధిస్తున్న యువతి



రోడ్డుషోలో సైకిల్ గుర్తు చూపుతున్న తెదేపా అభిమానులు



డి మార్టు కూడలిలో చంద్రబాబు రోడ్డు షోను మేడ పైనుంచి చూస్తున్న ప్రజలు



హెలికాప్టర్ దిగి వస్తున్న సీఎం ముఖ్యమంత్రి



నేడు సీఎం పర్యటన సాగేదిలా..

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు శనివారం రాత్రి ఏడీబీ రోడ్డులోని పరిణయ ఫంక్షన్ హాల్లో బస చేశారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఆయన స్థానిక కుల సంఘాల నాయకులతో సమావేశమవుతారు. వారి సమస్యలు తెలుసుకుంటారు. 11గంటలకు కాకినాడలోని అంబేడ్కర్ భవన్‌కు చేరుకుంటారు. అక్కడ నగరానికి చెందిన మహిళా సంఘాలతో సమావేశమవుతారు.

మధ్యాహ్నం 2 గంటలకు జగన్నాథపురం వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగే బహిరంగ సభలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. అక్కడ్నుంచి సాయంత్రం 4గంటలకు పోలీస్ పేరేడ్ గ్రౌండ్ నుంచి హెలికాప్టర్‌లో రాజధాని అమరావతి చేరుకుంటారని తెదేపా జిల్లా కార్యాలయం ఈ వివరాలను తెలిపింది.

నేడు వైకాపా అధ్యక్షుడు జగన్ రాక

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రతిపక్ష నేత, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదివారం కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించనున్నారు. శనివారం ఆయన పర్యటన ఇక్కడ జరగాల్సి ఉండగా, అనారోగ్య కారణాలతో ఆదివారానికి వాయిదా పడింది. ఈ ఎన్నికల్లో ప్రచారానికి ఆఖరి రోజు ఆదివారం ఉదయం 10.30 గంటలకు కాకినాడలోని అన్నమ్మఘాటీ కూడలి నుంచి జగన్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారు. అక్కడ బహిరంగ సభలో మాట్లాడతారు. రోడ్‌షోగా జగన్నాథపురం వంతెన మీదుగా సినిమారోడ్డు, కల్పన కూడలికి చేరుకుంటారు. అక్కడ్నుంచి సాంబమూర్తినగర్ పైవంతెన మీదుగా రోడ్‌షోగా డెయిరీ ఫారం కూడలికి చేరుకుంటారు. అక్కడ మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ సభలో మాట్లాడతారు.

కాకినాడకు కేంద్రం నిధులిచ్చినా.. రాష్ట్రం ఇవ్వలేదు

మాజీ మంత్రి ధర్మాన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పది వేల మందికి ఉపాధినిచ్చే యాంకరేజ్‌పోర్టును గాలికి వదిలేశారు.. కాకినాడ స్మార్ట్‌సిటీకి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాల్సిన వాటా సొమ్మును విస్మరించారు.. నగరాభివృద్ధిని నిలువెల్లా నిర్లక్ష్యం చేసిన సీఎం చంద్రబాబు ఇక్కడి పౌరులను ఎలా ఓటు అడుగుతారని మాజీ మంత్రి, వైకాపా నేత ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. శనివారం కాకినాడలోని వైకాపా ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10వేల మందికి జీవనాధారమైన యాంకరేజ్‌పోర్టులకు ఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టలేదని, దీంతో కార్మికులు ఉపాధి కోల్పోయారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కాకినాడను స్మార్ట్‌సిటీగా ఎంపిక చేసి నిధులు విడుదల చేసినా, రాష్ట్రం తన వాటా ఇవ్వలేదని, దీంతో ఒక్కపని కూడా పూర్తికాలేదన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెదేపాకు ఓటేస్తే ఏడాదిన్నరే ఆ ప్రభుత్వం ఉంటుందని, వైకాపాకు ఓటేస్తే మూడున్నరేళ్లు జగన్ ప్రభుత్వం ఉంటుందని, తద్వారా అభివృద్ధి చేసుకోవచ్చునని అన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

అధికారులు ఒత్తిళ్లకు తలొగ్గవద్దు

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో అధికార తెదేపా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తోందని వైకాపా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆరోపించారు. ఓటర్ల ఆధార్‌కార్డులు, ఓటరు స్లిప్‌లు సేకరించి అధికార తెదేపా ఓటర్లను భయపెడుతోంది. ఈనెల 29న జరుగునున్న కాకినాడ నగరాపాలక సంస్థ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేస్తున్నారో , వీటి ద్వారా తెలిసిపోతుందని, తెదేపాకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు కట్ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. డ్వాక్రా మహిళల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేస్తున్నారని , దీనిపై ఎన్నికల కమిషన్ తనిఖీ చేయించాలని కోరారు. మెప్మా, డీఆర్‌డీఏ, డ్వామా సిబ్బందిని ఉపయోగించి డ్వాక్రా మహిళలను ప్రలోభ పెడుతున్నారని, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలను కూడా ఎన్నికల ప్రచారానికి వినియోగిస్తున్నారని ఆరోపించారు.

29 వరకూ మద్యం దుకాణాలు మూసివేయాలి: కలెక్టర్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ కాకినాడ నగరంతో పాటు 5 కిలోమీటర్ల పరిధిలోని మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, క్లబ్‌లు, మిలటరీ క్యాంటీన్లు, కల్లు దుకాణాల్లో విక్రయాలు నిలిపివేస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్తికేయ మిశ్రా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబరు 1న ఓట్ల లెక్కింపు రోజూ కూడా వీటిని మూసివేయాలని ఆదేశాలు ఇచ్చారు.

కోడ్ ఉల్లంఘిస్తే సమాచారమివ్వండి

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా, నగదు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ చేసినా సమాచారం అందించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు. ఈ మేరకు బృందాలను నియమించామని తెలిపారు. మోడల్ కోడ్ అమలు, స్టాటిక్ సర్వైవల్ బృందాలు, ఫ్లయింగ్‌స్క్వాడ్‌లకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఓటర్లను ప్రలోభపెడితే కఠిన చర్యలు చేపడతామని ప్రకటించారు.

విజన్ ఉన్న వ్యక్తిని గెలిపిద్దాం: గంటా

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు నిధులు వేలకోట్ల రూపాయలు విడుదల చేస్తోందని విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. కాకినాడలోని ఓ ఫంక్షన్ హాలులో ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షతన శనివారం ప్రైవేటు విద్యాసంస్థల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కర్నూలులోని ఓ విద్యాసంస్థలో విద్యార్థిని ఆత్మహత్య సంఘటన దురదృష్టకరం, ఇదే సమయంలో కరస్పాండెంట్‌పై దాడులు జరగటం బాధాకరమన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రత్యేక చట్టం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి పిల్లవాడి బాధ్యత ప్రైవేటు విద్యాసంస్థలదే. విలువలు, విజ్ఞానంతో కూడిన పరిపూర్ణమైన విద్యార్థులను తయారు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను ఆదర్శ పాఠశాల, కళాశాలలుగా తీర్చిదిద్ది ఏపీని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కష్టపడుతున్నారు. అటువంటి వ్యక్తిని గెలిపిస్తే భవిష్యత్తులో ఏపీ అగ్రపథాన నిలుస్తుందన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రైవేటు విద్యాసంస్థలు తమ వంతు సహకారం అందించి విజన్‌ఉన్న ముఖ్యమంత్రిని గెలిపించి బహుమానంగా ఇవ్వాలన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పండుల రవీంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కాకినాడ-నర్సాపురం రైల్వేలైను కదలిక, కాకినాడ-కత్తిపూడి-విశాఖ-కోల్‌కతా జాతీయరహదారి వంటి ప్రాజెక్టు పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. అటువంటి వ్యక్తిని సీఎంగా చూడాలంటే ఈ ఎన్నికల్లో తెదేపా, భాజపా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు, ప్రగతి పూర్ణచంద్రరావు, ప్రగతి కృష్ణారావు, పోతుల వెంకటవిశ్వం, సత్యనారాయణరాజు, పి.కనకరాజు, శ్రీవిజయ్, దుర్గాప్రసాద్, విశ్వేశ్వరరెడ్డి, ఏవీ నాయుడు, మల్లీశ్వరరెడ్డి, వెంకటరమణ, శాంతిరాములు, పలు ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు, నిర్వాహకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న గంటా శ్రీనివాసరావు

వైకాపాను గెలిపించండి: ఎమ్మెల్యే రోజా

భానుగుడిసెంటర్(కాకినాడ): నంద్యాలలో మైనార్టీ ఓట్ల కోసం భాజపా కండువాలు లేకుండా తిరిగిన నాయకులు... కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో మాత్రం పురందేశ్వరి, ఇతర నాయకులతో ప్రచారంలో పాల్గొంటున్నారు... దీన్ని బట్టి తెదేపాలో నైతిక విలువలు ఎంతకు దిగజారాయన్నది అర్థమవుతోందని వైకాపా ఎమ్మెల్యే రోజా విమర్శించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా శనివారం నగరంలో రోడ్‌షోలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేసి అక్కడ సంపాదించిన ఆస్తులను కాకినాడలో పంచేందుకు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వచ్చారని విమర్శించారు. 2014లో ఒక్కసారి ఓటు వేసినందుకు గత మూడేళ్లుగా మోసపోయింది చాలు... రానున్న రెండేళ్లయినా అభివృద్ధి జరగాలంటే కార్పొరేషన్ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటువేసి వైకాపాను గెలిపించాలని కోరారు. చంద్రబాబు వచ్చిన తర్వాత అర్హులైన వృద్ధులకు పింఛన్లు తీసేయటం, ఉపకార వేతనాలు ఆగిపోవటం, వీధివీధినా మద్యం దుకాణాలు వంటివి పెరిగిపోయాయన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని జగనన్న ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి, అభివృద్ధి దిశగా నడిపించాలన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో నగర పౌరులు అధికార తెదేపాకు దిమ్మతిరిగి బొమ్మ కనిపించేలా చేయాలన్నారు. ఇచ్చిన వాగ్దానాలను గజినీలా చంద్రబాబు మర్చిపోతున్నారని ఆక్షేపించారు. కాపులను బీసీల్లో చేర్చుతామని చెప్పి విస్మరించారని అన్నారు.



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోజా

నగరాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది: పురందేశ్వరి

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే ఆకర్షణీయ నగరాల తొలి జాబితాలోనే ఎంపిక చేసిన మోదీ రూ.400 కోట్లు కేటాయించారని కేంద్రమాజీ మంత్రి, భాజపా నాయకురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. భాజపా అభ్యర్థులు పోటీ చేస్తున్న తొమ్మిది డివిజన్లలో శుక్ర, శని వారాల్లో ఆమె నగరంలో ప్రచారం చేశారు. కాకినాడ అభివృద్ధిలో భాగంగా కేంద్రం తాగునీరు, మురుగు నీటి కాలువలకు రూ.90 కోట్లు కేటాయించిందన్నారు. స్మార్ట్‌సిటీకి కేటాయించిన రూ.400 కోట్లు ఇక్కడ స్థానిక కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు లేక ఖర్చుకాకుండా ఉండిపోయాయన్నారు. భాజపా ప్రతినిధులు ఎన్నికైతే కేంద్రం నుంచి నిధులు దండిగా తీసుకువచ్చి, నగరాభివృద్ధికి పాటు పడతారన్నారు. వంట చేసే వాళ్లు.. వడ్డించేవాళ్లు మనవాళ్లే అయితే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. త్వరలోనే కాకినాడలో కేంద్ర ప్రభుత్వం లాజిస్టిక్ పార్కును ప్రారంభిస్తుందన్నారు. నగరంలో యువతకు నైపుణ్య శిక్షణ అందించి, ఉపాధి కల్పించేందుకు కౌసల్య వికాస కేంద్రం ఏర్పాటవుతుందన్నారు. కాకినాడలో పేదలందరికీ ఇళ్లు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు వెంకయ్యనాయుడు పదివేల గృహాలను మంజూరు చేశారన్నారు. అభివృద్ధిని చూసి తెదేపా-భాజపా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



ప్రచారంలో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరి

నేడు రఘువీరారెడ్డి ఎన్నికల ప్రచారం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి పాల్గొంటారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ తెలిపారు. ఉదయం 9 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి ప్రచారం ప్రారంభం అవుతుందని, మొత్తం 17 డివిజన్లలో ఆయన ప్రచారం సాగనుందన్నారు. 31, 32, 13, 11, 9, 2, 1, 50, 47, 46, 35, 39, 38, 16, 23, 24 డివిజన్లలో ప్రచారం నిర్వహిస్తారని, ఆయనతో పాటు కేంద్ర మాజీ మంత్రి ఎం.ఎం.పళ్లంరాజు, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శులు గిడుగు రుద్రరాజు, జంగా గౌతమ్ తదితరులు పాల్గొంటారన్నారు. 47వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిట్టా ప్రసన్నకుమారి తరుపున ఎం.ఎం.పళ్లంరాజు ప్రచారం నిర్వహించారు.



47వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు, డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ

చంద్రబాబు పాలన నీరో కంటే ఘోరం: భూమన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నారావారి పాలన నీరో కంటే ఘోరంగా ఉందని వైకాపా నేత భూమన కరుణాకరరెడ్డి ఆరోపించారు. శనివారం కాకినాడలోని వైకాపా ఎన్నికల కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దేశంలో అందరి సీఎంల కన్నా చంద్రబాబు అత్యంత బలహీనంగా ఉన్నారని, దేశ రాజకీయాల్లో ఆయన మచ్చగా మిగిలిపోయారని విమర్శించారు.

అబద్ధాల్లో ఆస్కార్ ఇవ్వొచ్చు: సీఎం చంద్రబాబుకు అబద్ధాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శనివారం కాకినాడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత మూడేళ్ల కాలంలో కాకినాడ ప్రజలను మోసం చేశారని, మళ్లీ మరోసారి మోసం చేయటానికి వచ్చారని అన్నారు. కాకినాడకు పెట్రోకారిడార్, లాజిస్టిక్ వర్సిటీ, రెండో పోర్టు ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు.



మాట్లాడుతున్న వైకాపా నేత కరుణాకరరెడ్డి



ప్రచారం చేస్తున్న '123 స్వచ్ఛ పాలిటిక్స్' కార్యకర్తలు

స్వచ్ఛ సమాజం కోసం...

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నోటుకు ఓటును అమ్ముకోవద్దని 123 స్వచ్ఛ పాలిటిక్స్ సంస్థకు చెందిన కార్యకర్తలు శనివారం కాకినాడలో ప్రచారం నిర్వహించారు. ముందుగా ఓటు విలువను తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను కలెక్టర్ కార్తికేయ మిశ్రా విడుదల చేశారు. గుంటూరు, కృష్ణా, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన సంస్థ ప్రతినిధులు కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఓటు వేసే వారిలో చైతన్యం తీసుకురావటానికి సంకల్పించి ఈ ప్రచారం చేపట్టారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధంలాంటిదని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆటో ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి కరిమిల స్వామి మాట్లాడుతూ ఓటరు గుర్తింపు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరారు. ఆన్‌లైన్ ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించాలని, ఎన్నికల మ్యానిఫెస్టో, హామీలను అమలు చేయని పార్టీలపై అనర్హత వేటు వేయాలని కోరారు. రీకాల్ చట్టాన్ని తీసుకురావాలని, మద్యం, నగదు పంపిణీని నిరోధించాలని కోరారు.

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!

విదేశం... విశేషం!





దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 విస్తీర్ణం: 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా అధికారిక లిపి: మలయ్
జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాబాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

మన శక్తి కన్నా
చాలా సార్లు సహనం
మంచి ఫలితాల్ని ఇస్తుంది
- ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Qualification = యోగ్యత
● నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!



టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- జి.డి.ఆర్. పట్నాయక్, ఖమ్మం

అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH			
2. FOREHEAD			
3. WORM			

- ఎం.వి.కృష్ణసమీరా, బెంగళూరు

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- బి. రాజేశ్వర్, పొన్కల్

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ఎందుకు? ఏమిటి? ఎలా?


జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారిపోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.



- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)

అక్షరాలా బొమ్మ



జవాబులు: చిలిపి ప్రశ్న: మొదటి అక్షరం! అవే పదాలు: 1. నునుపు 2. నుదురు 3. పురుగు

EENADU THE Ec WAY CLASSIFIEDS

REAL ESTATE



FLAT FOR SALE

రాజమండ్రి, శ్రీనగర్‌లో 3 BHK ఈస్ట్ & వెస్ట్ ఫేసింగ్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Contact Cell: 92999 96969.

Rjy, నేతాజీనగర్, హిందీ పండిట్ స్కూల్ ఎదురుగా సిరి-2 అపార్ట్‌మెంట్ నందు S-3, 950 Sft., 2 BHK అన్ని వసతులతో Flat అమ్మకం కలదు. V.రవిచంద్ర, ✆ 075063 86357.

రాజమండ్రి, నారాయణపురంలో NH-5కి దగ్గరలో కొత్తగా కన్‌స్ట్రక్షన్ చేస్తున్న Hema's Padmaja రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌నందు 2BHK E/F, W/F అమ్మకం. ✆ 98662 44430, 90142 82999.

కాకినాడ, భానుగుడి జం., శ్రీరామ్‌నగర్ లక్ష్మీరాయల్ అపార్ట్‌మెంట్ 2 BHK Flat, E/F, 1003 Sft., 4వ ఫ్లోర్, లిఫ్ట్, కార్ పార్కింగ్ కలదు. 27 Lakhs. ✆ 96422 11144.

Rjy మోరంపూడి సెంటరుకు అర కి.మీ. దూరంలో హుకుంపేట సరస్వతి స్కూలు వెనుక, హైవే నుంచి 3వ బిట్ అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్లు అమ్మబడును. ✆ 92466 52620, 92466 55902.

ఫ్లాష్... ఫ్లాష్... కేవలం నెల నెల వాయిదాల పద్ధతిలో చెల్లిస్తూ... 2 BHK, 1041 Sft. ఫ్లాట్ మీ సొంతం చేసుకోండి. Cell: 80999 94652, 91336 84256.

Rjy ఆర్ట్స్ కాలేజి వెనుక New Cons. 3 BHK W/F & AVA రోడ్‌లో 2 & 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. రెడీ టు ఆక్యుపై. ✆ 83412 20233, 99496 69555.

గ్రౌండ్ ఫ్లోర్‌లో
ఫ్లాట్స్ అమ్మకం
రెడీ టూ ఆక్యుపేషన్
రాజమండ్రి, గోకవరం బస్టాండ్ దేవిచౌక్, గోదావరి రైల్వేస్టేషన్, కోటగుమ్మం దగ్గరలో
- 3 B/R డీలక్స్ ఫ్లాట్స్
- 100% వాస్తు పూర్తి టేకువుడ్
- 21 వేల అడుగుల కమర్షియల్ స్పేస్
- బ్యాంక్ లోన్ సదుపాయం

ప్రమోటర్స్: M.చక్రధరరావు
శ్రీ విజయలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్
నాగదేవి థియేటర్ ఎదురుగా
గౌతమి లైబ్రరి ప్రక్కన, రాజమండ్రి
☎ 94403 23634

HOUSE FOR SALE

రాజమండ్రి, రంభ థియేటర్ వద్ద సందులో 95 చ॥గ॥ N/F, 3 అంతస్తులు బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Contact Cell: 94936 96541.

కాకినాడ మెయిన్‌రోడ్, పెద్దమార్కెట్ దగ్గర 95 గజాలలో 2 ఫ్లోర్స్ ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 48 Lack ఖరీదు. ✆ 93484 44410, 90306 00997.

RJY, బొమ్మూరు మురళీకొండ శివనగర్‌లో ఈస్ట్ ఫేసింగ్ 166 చ॥గ॥లలో 2 B/R ఇండివిడ్యువల్ బిల్డింగ్ గృహప్రవేశమునకు రెడీగా అమ్మకం. Cell: 96405 78526.

పిఠాపురం మిరపకాయల వీధినందు 84 చ॥గ॥ స్థలంలో న్యూ డ్యూప్లెక్స్ బిల్డింగ్ & కత్తూలగూడెం నందు 4 సెంట్లు ఖాళీస్థలం అమ్మకమునకు కలదు. ✆ 96667 47607, 89190 21225.

రాజమండ్రి, J.N.రోడ్డు దగ్గరలో కొత్తగా కట్టిన అందమైన అద్భుతమైన వాస్తుగల N/F (G+2) 3 ఫ్లోర్స్ లేటెస్ట్ మోడల్ కళ్లిన ఇండివిడ్యువల్ న్యూ బిల్డింగ్ అమ్మకం. ✆ 86398 68173, 83744 37712.(నో బ్రోకర్స్)

★ **రాజమండ్రిలో మీ** స్థలంలో / స్థలం చూపించి 100% వాస్తు, ఖచ్చితమైన నాణ్యతా ప్రమాణాలతో, అందంగా భవనం నిర్మించి ఇవ్వబడును. సంప్ర: సెల్: 94920 01119.

రాజమండ్రి, ధవళేశ్వరం శ్రీలక్ష్మీనరసింహ నగర్‌లో ఇండివిడ్యువల్ ప్రపోజ్డ్ బిల్డింగ్స్ అమ్మకమునకు కలవు. లోన్ సౌకర్యం కలదు. 100% వాస్తు. Cell: 98491 95596.

కాకినాడ, జగన్నాథపురం దగ్గర MSN ఛార్టీస్, APT కాలేజి దగ్గరలో 2 ఫ్లోర్స్, W/F, 196 చ॥గ॥ ఇండివిడ్యువల్ బిల్డింగ్ అన్ని సదుపాయాలతో అమ్మబడును. ✆ 88854 20856, 81062 25112.

కాకినాడ, APSP వెనుక శ్రీనివాస్‌నగర్, వినాయకుడి గుడి దగ్గర 80 చ॥గ॥లో ఇండివిడ్యువల్ బిల్డింగ్ E/F అన్ని సదుపాయాలతో అమ్మబడును. ✆ 99898 28100, 79819 53884.

కాకినాడ – వలసపాకల మెయిన్‌రోడ్‌కు దగ్గరలో వీర్రాజు గారి హాస్పిటల్ వీధిలో ఈస్ట్/ నార్త్ కార్నర్ గల ఇల్లు అమ్మబడును. Cont. Cell: 95732 61819.

రాజమండ్రి, బొమ్మూరు పంచాయతీ దగ్గర 93 చ॥గ॥లో గల ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకమునకు కలదు. D.No.3-800, Cont: 99662 86467, 96422 81177.

RJY, నేతాజీనగర్ 15 వీధినందు గ్రూప్‌హౌస్, ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ధవళేశ్వరంనందు ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ కలవు. ✆ 98492 11057, 98486 84347.

కేవలం 16.90 లక్షలకే
సొంత ఇల్లు
25 సం॥లు అనుభవం కలిగి వందలాది మందికి సొంత ఇంటి కలను నిజంచేసి మాచే నూతనంగా గోకవరంలో ప్రారంభించిన **సాయి ప్రియాంక టౌన్‌షిప్** నందు తారురోడ్లు, ఎలక్ట్రిసిటి, CC డ్రెయిన్స్, గ్రీనరీ మరియు ఫెన్సింగ్‌తో కూడిన కాంపౌండ్ వాల్ మొదలగు అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేయబడిన వెంచర్ నందు 100% వాస్తుతో మీ సొంత ఇంటి కలను నిజం చేసుకోండి.
సాయి ప్రియాంక హౌసింగ్ ప్రాజెక్ట్స్ (ప్రై) లిమిటెడ్
ISO 9001:2008 Certified Company
Contact: 93917 07122
0883-2448500, 2442000

వేలం ద్వారా అమ్మకం. రాజమండ్రిలో 126 చ॥గ॥లో ఇల్లు రూ॥ 25 లక్షలకు మరియు 1050 చ॥అ॥ కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ రూ॥ 20.50 లక్షలకు. సంప్రదించగలరు. 0891-2871941/ 2871940.

కాకినాడలో మెటీరియల్ కాంట్రాక్ట్ పద్ధతిలో అతి తక్కువ ధరకు మీకు నచ్చిన విధంగా ఫ్లోర్ ప్లాన్ డిజైన్ చేసి ఆధునిక వసతులతో ఇళ్లు కట్టించి ఇవ్వబడును. సెల్: 98499 68553, 80747 85435.

కేవలం 18.99 లక్షలకే
సొంత ఇల్లు
పెద్దాపురం పట్టణంలో మున్సిపల్ ఆఫీస్, శ్రీ ప్రకాశ్ స్కూల్ దగ్గరలో వరహాలయ్యపేటలో నూతనంగా మాచే వేయబడిన DTCP లేఅవుట్ వెంచర్ నందు 100% వాస్తుతో ఇండివిడ్యువల్ హౌసెస్ మరియు ప్లాట్స్ అందుబాటు ధరలలో అమ్మబడును. తారురోడ్లు, ఎలక్ట్రిసిటీ, సి.సి. డ్రైన్స్, గ్రీనరీ మరియు ఫెన్సింగ్‌తో కూడిన కాంపౌండ్ వాల్.
సెల్: 90003 25359

Rjy, కాతేరు మెయిన్‌రోడ్డుకి దగ్గరలో 109 చ॥గ॥ (38x26) తూర్పు, ఉత్తర కార్నర్ రెండు పోర్షన్స్ పెంకుటిల్లు అమ్మకం. (నో బ్రోకర్స్). ✆ 74168 42128, 81216 00589.

రాజమండ్రి, దివాన్‌చెరువు, విజ్ఞాన్ కాటన్ స్కూల్ ప్రక్కన 150 చ॥గ॥లలో 2 బెడ్‌రూమ్ ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకం. Cell: 96528 69666, 98851 69666.

కొంతమూరు SBI బ్యాంక్ ప్రక్క రోడ్, రాజరాజేశ్వరినగర్‌లో 150 చ॥గ॥ల చొప్పున S/F రెండు బిల్డింగ్‌లు అమ్మకము. ✆ 83096 10585.

రాజమండ్రి, నారాయణపురం వాంబే కాలనీ దగ్గరలో 365 చ॥గ॥లలో 10 పోర్షన్ల బంగాళా పెంకుటిల్లు & దేవిచౌక్ దగ్గరలో రామచంద్రరావుపేట 4వ అడ్డ వీధిలో 225 చ॥గ॥లో డాబాఇల్లు అమ్మకం. ✆ 88855 76081.

కాకినాడ, రాయుడుపాలెం, రాజీవ్‌నగర్ రోడ్ నెం.4లో 3 BHK ఇండివిడ్యువల్ E/F డూప్లెక్స్ హౌస్ కార్ స్పేస్ మరియు అన్నిసదుపాయాలతో అద్దెకు కలదు. (ఎంప్లాయీస్‌కు మాత్రమే). @ 97044 59908.

కాకినాడ, రాయుడుపాలెం పేరాబత్తులవారి వీధిలో కొత్తగా నిర్మించిన శివాలయం ఎదురుగా E/Fలో (180) మరియు W/Fలో (150) Sq.Yards న్యూ బిల్డింగ్‌లు అమ్మకానికి కలవు. ✆ 98483 90418, 99512 99533.

రాజోలు మండలం, తాటిపాక డా॥ సీతారామారావు గారి కళ్ల హాస్పిటల్ రోడ్ చివరలో 1 1/2 సెంట్లలో డబుల్ స్టేర్ బిల్డింగ్ అన్ని వసతులతో అమ్మకం. ✆ 98499 21359/ 90302 13274.

అపార్ట్‌మెంట్ ధరకే
ఇండివిడ్యువల్ బిల్డింగ్స్
SKS మెగా ప్రాజెక్ట్స్
మరో ఆణిముత్యం
SKS బృందావనం
పెద్దాపురం మున్సిపాలిటీ
ADB రోడ్‌ను ఆనుకుని DTCP లేఅవుట్‌లో అందుబాటు ధరలలో 200 నుండి 700 చ॥గ॥ల వరకు రెసిడెన్షియల్ & కమర్షియల్ స్థలములు మరియు బిల్డింగ్స్ నిర్మించి ఇవ్వబడును
SKS MEGA TOWNSHIP
@ Ganganapalli, Kakinada
DUPLEX VILLAS
2 & 3 BHK LUXURY FLATS
Eminities: • సి.సి. కెమెరాలు • లిఫ్ట్ • జనరేటర్ • ఇంటర్‌కామ్
ఫోన్: 0884-2343539
సెల్: 92480 51318, 92480 51319
www.sksmegaprojects.com

సామర్లకోట, చంద్రశేఖరస్వామి గుడి వద్ద 240 చ॥గ॥లలో నిర్మించిన G+1, 2 BHK + ప్రత్యేక పూజా గది మరియు స్టోర్ రూమ్ కలిగిన ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకం. Cont: 96688 17666.(నో బ్రోకర్స్).

కాకినాడ రామేశ్వరంలో 60 మరియు 102 గజాలలో నిర్మించిన బిల్డింగ్స్ మరియు మాధవపట్నంలో పంటపొలం 1 ఎకరం అమ్మకం. సెల్: 73969 28817.

RJY, కొంతమూరు కళ్యాణ్‌నగర్‌లో 160 గజాల W/F & 125 గజాల N/F ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకానికి కలవు. Cell: 99895 14888, 94406 84079.

రాజమండ్రికి 9 Km, దివాన్‌చెరువుకు 3 Km దూరం, పాలచర్ల గ్రామంలో మెయిన్‌రోడ్డుకి E/F, పెంకుటిల్లు ఉత్తరం వైపు పోర్షన్ 100 చ॥గ॥ స్థలంలో అమ్మకం. ✆ 98486 80599, 94911 90718.

LAND FOR SALE

Agricultural Land 240/120/or 30 Acres for Sale. 24KM from Gudur, Chennai Highway, Nellore Dist. Clear Title Canal Irrigation. Now Excellent Location. No Labour Problem Good Value For Investment. 9948042212.

కాకినాడ దగ్గర చిత్రాడలో హైవేకి 1 కి॥మీ॥ దూరంలో లేఅవుట్‌కి అనువుగా ఉన్న 2 ఎకరాల భూమి అమ్మకమునకు కలదు. Contact సెల్: 92468 45678.

ప్రత్తిపాడు, ధర్మవరం హైవేకు దగ్గరలో హైస్కూల్ ప్రక్కన య. 2-00 భూమి అమ్మకమునకు కలదు. Contact Cell: 99903 72904, 84650 88329.

రాజమండ్రి – భూపాలపట్నంలో తారు రోడ్డుకు దగ్గరగా 3 ఎకరముల జీడిమామిడి తోట అమ్మబడును. సంప్ర: 96182 17658 & 94905 65818.

2.67 సెంట్లు స్థలంలో లక్ష SFt గల గోడౌన్స్‌తో కూడిన వాణిజ్య సముదాయం సోమేశ్వరంయందు ఎస్సార్ పెట్రోల్‌బంకు ప్రక్కన అమ్మకంనకు కలదు. @ 5.50 Cr. సంప్ర: ✆ 70130 74801, 84990 51117.

పి.గన్నవరం మండలం, నరేంద్రపురం గ్రామంలో రోడ్ ప్రక్కన 1.70 సెంట్లు కమర్షియల్ ల్యాండ్ అమ్మకం. Cont: 89784 38888.

అమరావతికి 2Kmల దగ్గరలో గుంటూరు రోడ్‌లో మెయిన్‌రోడ్ ఫేసింగ్ 12 ఎకరాల పొలం అమ్మబడును. సంప్రదించువారు. ✆ :93900 97114.

పశ్చిమగోదావరి జిల్లా, ఉండ్రాజవరం, మోర్తకి మధ్యలో కాయర్‌బోర్డ్ ప్రక్కన, మెయిన్‌రోడ్డుకి చేర్చి 2 ఎకరాలు E/F ల్యాండ్ అమ్మకమునకు కలదు. (No Brokers). ✆ 77806 74716.

ఏలూరు వద్ద విజయరాయిలో సంవత్సరానికి 20 లక్షల ఆదాయం వచ్చు 40 ఎకరముల కొబ్బరి, కోకో తోట అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 95737 48705.

స్మార్ట్‌సిటీ కాకినాడలో చొల్లంగి వద్ద మెయిన్‌రోడ్‌కు దగ్గరలో య. 3.33 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. సెల్: 99895 38999, 96768 63899.

PLOT FOR SALE

ఫ్లాష్... ఫ్లాష్... RJY నన్నయ్య యూనివర్శిటీకి అతి దగ్గరలో 50 వేలు కట్టి ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించుకోండి. మిగిలిన పేమెంట్ నెలనెలా కట్టుకునే సువర్ణావకాశం. M.N.Rao. ✆ 93901 15555, 73829 28298.

గోదావరి గార్డెన్స్ 30 ఎ॥ల లేఅవుట్‌నందు 120 చ॥గ॥ల ఇంటిస్థలం చ॥గ॥ 1కి రూ.3,800/-లకే పూర్తి డెవలప్‌మెంట్‌తో ఎయిర్‌పోర్ట్‌కి అతి చేరువుగా కేవలం 2,50,000లకే స్పాట్ రిజిస్ట్రేషన్. ఆపై E.M.I. పద్ధతిలో చెల్లించవచ్చు. 6 సం॥లు ఫ్రీ మెయింటెనెన్స్ ద్వారా తిరిగి ఆదాయం పొందే అవకాశం. ✆ 92466 44806, 77940 16946.

రాజమండ్రి, బొమ్మూరుకు 3 కి॥మీ॥ దూరంలో రాజవోలు పెట్రోలు బంకును ఆనుకుని ఉన్న శ్రీ రత్నా గార్డెన్స్ DTCP లేఅవుట్‌లో తూర్పు ఫేసింగ్ 200 గజముల స్థలం అమ్మబడును. ✆ 80087 56788.

స్థలం అమ్మకం
ధవళేశ్వరం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, మెయిన్ రోడ్డు ఫేసింగ్ నార్త్, వెస్ట్ రోడ్‌తో 3100 చ॥గ॥లలో బార్ ఉన్న బిల్డింగ్‌తో కలిపి అమ్మకం లేదా డవలప్‌మెంట్‌కి కలదు.
93932 33366

రాజమండ్రి అతిదగ్గరలో నామవరం ఊరిని ఆనుకుని DTCP అప్రూవ్ అన్ని ఫేసింగ్‌ల ప్లాట్స్ అమ్మకం. పొలంపై ఫైనాన్స్ సౌకర్యం కలదు. ✆ 76600 54949, 83414 22111.

జనచైతన్య, పెద్దంబర్‌పేట, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, తారామతిపేట, హైదరాబాద్ చుట్టుపక్కల ప్లాట్లు కొనబడును. 9247446108 B.N.Rao.

రాజమండ్రి, బీజాపురి, మంచి అందమైన అద్భుతమైన వాస్తుగల East Face, DTCP 244 చ॥గ॥లు (55x40) స్థలం అమ్మకం. (నో బ్రోకర్స్), సంప్ర: 99082 44361.

రాజమండ్రి ఈస్ట్‌రైల్వేస్టేషన్ రోడ్‌లో బాబానగర్ 2వ వీధి (సబ్‌స్టేషన్ ప్రక్కన) E/F (35x50) కొలతలు గల 195 చ॥గ॥ 30 అ॥ రోడ్డుకు చేర్చి స్థలాలు అమ్మకం. ✆ 87123 61248.

రాజమండ్రి కోలమూరు, పొన్నాలమ్మ గుడి ఎదురుగా, 4 లైన్ల రోడ్డుకు చేరివుండి ఇప్పటికే బిల్డింగ్‌లతో అభివృద్ధిచెందుతున్న DTCP ఆమోదం పొందిన రావిపాటి పుష్ప HCDC High Tech Town Shipలో 200 చ.గ. నుండి 450 చ.గ. వరకు కొన్ని ప్లాట్లు అమ్మకానికి కలవు. వివరాలకు: ✆ 081973 43488, 79012 66145.

ADB రోడ్డులో 111 గ॥లు 3 లక్షలకు మాత్రమే, చిత్రాడలో ఉడా అప్రూవల్ లేఅవుట్‌లో మరియు 216 బైపాస్ దగ్గరగా నడకుదురు, V.K.రాయపురంనందు DTCP స్థలములు అమ్మకమునకు కలవు. ✆ 80990 05158, 98494 15677.

శ్రీ గిరిధారి ప్రాజెక్ట్స్ వారి
వడిశలేరు టౌన్‌షిప్
ADB రోడ్‌కు 300 మీ॥ దూరంలో వడిశలేరు ఊరు ఇళ్ళమధ్యలో తక్షణ గృహ నిర్మాణం కొరకు DTCP అప్రూవ్డ్ గల ప్లాట్స్ కలవు
బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు
★ ఎవెన్యూ ప్లాంటేషన్ ★ ఆల్‌బ్లాక్ టాప్ రోడ్స్ ★ ఎలక్ట్రిసిటీ ★ 80 వేల లీటర్లు గల వాటర్ ట్యాంక్‌తో మంచినీటి సదుపాయం ★ చుట్టూ కాంపౌండ్ వాల్ ★ 24 x 7 సెక్యూరిటీ ★ స్పాట్ రిజిస్ట్రేషన్
0883-2449988
888 64 88888

జనచైతన్య హౌసింగ్ లి॥ పాత వెంచర్స్‌లో ప్లాట్‌లు అమ్మబడును/ కొనబడును. వివరములకు సెల్: 98481 69502.

బాగ్‌హయత్‌నగర్, మునగనూర్ కోహెడ, కుంట్లూరు, పసుమాముల, తారామతిపేట అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు కొనబడును. 9848975789/ 9182402290.

స్థలం మరియు ప్లాట్లు
అమ్మబడును
ఆచంట సెంటర్‌కి దగ్గరగా మెయిన్‌రోడ్ ప్రక్కన లేఅవుట్‌లో పార్క్‌కి ఎదురుగా ఒకే బ్లాకులో 9 సైట్లు (సుమారు 2000 చ॥గ॥) విడివిడిగాగాని ఏకమొత్తంగా గాని అమ్మబడును. DTCP అప్రూవ్డ్.
Cell: 89717 41111
99850 66847

ఉండూరు గ్రామం, ADB రోడ్‌కు దగ్గరలో సిమెంట్ రోడ్, ఎలక్ట్రిసిటీ సౌకర్యాలతో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు వీలుగా ఉన్న 386.6 చ॥గ॥ (40x87) వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకం. సెల్: 98494 31481.

రాజమండ్రి, వీరభద్రపురం, ఇన్‌కంటాక్స్ ఆఫీస్ వెనుక వీధిలో "సత్యవాణి రెసిడెన్సీ" నందు రెడీ టు ఆక్యుపెన్సీగా గల E/W 1500 Sft.తో 3 BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్ ఫెసిలిటీ కలదు. (హిందువులకు మాత్రమ). సెల్: 99894 99028.

రాజమండ్రి, NH-16(5), పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వెనుక, తారకరామానగర్‌నందు 440 చ॥గ॥ల స్థలం N/F 62x64. సెల్: 90322 17852.

రామచంద్రపురం సోమేశ్వరం ఎస్సార్ పెట్రోల్‌బంకు ప్రక్కన మూడు బిట్లు వేలసి A.C 1.22 సెంట్లు @ 27.50 లక్షలు సంప్ర: ✆ 84990 51117, 70130 74801.

ఫ్లాష్... ఫ్లాష్... Rjy GUDA (గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో కాబోయే Smart City 6 Lines హైవే (NH-16)కి GIET/GSL మెడికల్ కాలేజ్/ నన్నయ యూనివర్శిటీకి అతి దగ్గరలో తక్కువ రేట్లకే Open Plots ★ 90% బ్యాంక్ లోన్, 40 వేలకే అగ్రిమెంట్. ✆ 84639 95599.

చ॥గ॥ రూ.6,100లకే కాకినాడ దగ్గర "పెనుమర్తి"లో 202 చ॥గ॥ ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. (నో బ్రోకర్స్), సంప్రదించండి ఫోన్: 94949 23495/ 90594 31089.

కాకినాడ అర్బన్, సాంబమూర్తినగర్ 2వ వీధిలో W/F, 100 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. Contact Cell: 79812 86602, 83410 50830.

మోరంపూడి, దివాన్‌చెరువు, రాజానగరం నందు ఇండ్ల స్థలములు 165, 200, 220, 240, 267 గ॥ బ్యాంకు లోన్ సదుపాయంతో సువర్ణభూమి లే-అవుట్ నందు అమ్మకానికి కలవు. ✆ 90005 72238, 89777 76060.

GNT-VJA హైవేలో కాజ దగ్గర హాయ్‌లాండ్ వెనుక SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో సీడ్ CRDA అప్రూవల్‌తో య.114 గేటెడ్ కమ్యూనిటి వెంచర్లు విల్లాస్ & ఓపెన్ ప్లాట్‌కై ✆ 92999 96160.

3 లక్షలకే 111 చ॥గ॥ ఇంటి స్థలం స్వర్ణభూమి హౌసింగ్ - ఆదిత్యనగర్-2లో ఇంజినీరింగ్ కాలేజ్‌లు, కాబోయే 4 లైన్ల ADB రోడ్ దగ్గరలో. సైట్ విజిట్‌కై ✆ 70136 94484.

VEDANGO
Layouts
Airport Road
రాజమండ్రి
విమానాశ్రయానికి అతి చేరువలో వెంటనే ఇల్లు కట్టుకోవడానికి అద్భుతమైన సౌకర్యాలను అందిస్తుంది మీ వేదాంగో లేఅవుట్స్
✓ Electricity
✓ All Black Top Roads
✓ Compound Wall
✓ Well Planned Drainage
Contact
95150 53171
0883-2433334

వినాయక చవితి శుభాకాంక్షలతో కేవలం 1 లక్షా 60 వేలకే 111 చ॥గ॥ ఇంటి స్థలం. ప్రగతి ఇంజినీరింగ్ కాలేజి దగ్గర, ADB రోడ్డుకి చేరువలో, ఫ్రీ సైట్ విజిట్‌కై. శ్రీకృష్ణా హౌసింగ్. సెల్: 99483 27270.

కాకినాడ, APSP, S/F, 235 చ॥గ॥ (33x64) మరియు మాధవపట్నం, E/F, 195 చ॥గ॥ (30x58.6) అమ్మకం. సెల్: 99486 64161.

అమలాపురం SKBR కాలేజి ప్రక్కన అప్పారావునగర్‌లో 6 1/2 సెంట్లు W/F స్థలం 2 బిట్లుగా కలవు మరియు రాజమండ్రి, రాజానగరం GSL వెనుక బ్రాహ్మణ అగ్రహారంలో సైట్స్ కలవు. Cont: 99891 07108.

APCRDA అప్రూవ్డ్ 114 ఎ॥ల గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ రాజధాని హద్దుగా హ్యాయిలాండ్, కాజా టోల్‌గేట్ నుండి లే అవుట్ మధ్యగా సెక్రటరేట్‌కు 164 అ॥ల వెడల్పు గల సీడ్ యాక్సిస్ రోడ్ కలదు. 60% LIC లోన్‌తో ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్ అమ్మకమునకు కలదు. 90109 00026.

1,50,000/- రూ. కట్టి 150 గ॥ రిజిస్ట్రేషన్ చేసుకోండి. అమరావతి ఐకాన్ బ్రిడ్జి, ఊరు, ఇళ్ళ దగ్గర హౌసింగ్ ప్రాజెక్టు, మిగిలినవి సులభ వాయిదాలు. ఆటో, బస్ సౌ. (నో బ్రోకర్స్). ✆ 95507 63551.

Rjy - రైల్వేస్టేషన్ ఎదురుగా, రిలయన్స్ ట్రెండ్స్ దగ్గర, త్రినాథ్ వీధిలో 112 చ॥గ॥ (E/F) స్థలం అమ్మకం. సం. 98490 69234, 88866 61669.

కాకినాడ, గుడారిగుంట, శాస్త్రినగర్‌లో పడమర రోడ్‌గల 392 చ॥గ॥, 93వ నెంబర్ ఇంటిస్థలం అమ్మకం. సెల్: 98497-51812.

పిఠాపురం NH-214 చేర్చి 3వ బిట్ 30 అ॥ రోడ్డు, S/F, 200 చ॥గ॥లు (30x60) స్థలం అమ్మబడును. Contact Cell: 80995 67777.

Rjy హుకుంపేట ఈనాడు ఆఫీస్ ప్రక్కన DSR నగర్ నందు W/F 294 చ॥గ॥ స్థలంలో బిల్డింగ్‌తో సహా అమ్మకమునకు కలదు. ✆ 92913 58583, 73375 85853.

కాకినాడ, సర్పవరం, ఆటోనగర్‌లో 2 షాప్స్ గల బిల్డింగ్‌తో సహా 700 చ॥గ॥ల స్థలం 2 రోడ్స్ కార్నర్ బిట్ అమ్మకమునకు కలదు. Cont. Cell: 94409 74681.

కాకినాడ, కొండయ్యపాలెం, రంగరాయ మెడికల్ కాలేజ్ వెనుక 233 చ॥గ॥, 155 చ॥గ॥ E/F స్థలములు అమ్మకమునకు కలవు. Cont. Cell: 83175 78387.

అమలాపురం పేరూరు మేకల కాల్వ వంతెన దగ్గర NH-216 రోడ్‌కు 150 అ॥ దూరంలో 4.3 సెంట్ల నార్త్ సైట్ అమ్మకం. సెల్: 98487 04144.

సాయి
బృందావనం
మెగా టౌన్‌షిప్
Gateway of Grand Living
నడకుదురు హైవే రోడ్డుకు చేర్చి సాయిబాబా గుడి వద్ద
- కాకినాడ సిటీకి 3 కి.మీ.
- అప్‌కమింగ్ 216 హైవే రోడ్డుకు 1/2 కి.మీ.
- 40' అడుగుల బి.టి. రోడ్లు
- ఓపెన్ ఎయిర్ థియేటర్
- ఓపెన్ ఆడిటోరియం
- కాంక్రీట్ డ్రైనేజ్ • ప్లాట్ ఫామ్స్
- ల్యాండ్ స్కేప్ గార్డెన్
- చిల్డ్రన్ ప్లే గ్రౌండ్ • వాకింగ్ ట్రాక్
- ఎలక్ట్రిసిటీ • స్వీట్ గ్రౌండ్ వాటర్

శ్రీ షిరిడి సాయి హౌసింగ్స్
సాయి బృందావనం టౌన్‌షిప్, నడకుదురు
95531 81181, 88867 58181
www.ssshousings.com

రాజమండ్రి గాడాలలో E/F 217 చ॥గ॥ & రాజానగరం GSL ప్రక్కన DTCP అప్రూవల్‌తో W/F 202 చ॥గ॥ అమ్మకం. ✆ 85007 59976, నో బ్రోకర్స్.

కాకినాడ, ADB రోడ్‌లో గల కిరణ్ కంటి ఆసుపత్రి ఎదురుగా, వాసవినగర్ లేఅవుట్‌లో E/F, S/F ప్లాట్స్ అమ్మకానికి కలవు. Cont. Cell: 82971 96737.

ఫ్లాష్... ఫ్లాష్... బుకింగ్ ఎమౌంట్ లక్ష రూ॥ మాత్రమే, మిగిలింది బ్యాంక్ ద్వారా ఇప్పించబడును, ఎంప్లాయీస్‌కు మాత్రమే. MSN ఛార్టీస్ 1 Kmలో 238, 170 చ॥గ॥లు & ADB రోడ్, కిరణ్ కంటి హాస్పిటల్ దగ్గరలో DTCP స్థలం అమ్మబడును. ✆ 99891 03029.

కాకినాడ, జగన్నాథపురం - యానాం రోడ్డులో కమర్షియల్ స్థలం 227 చ॥గ॥, నడకుదురులో 5800 DTCP, రమణయ్యపేట దగ్గర సౌత్ 295 చ॥గ॥ స్థలములు అమ్మకమునకు కలవు. ✆ 99498 79874, 88855 58498.

కాకినాడ, దుర్గవిద్యుత్‌నగర్, ఇంజినీరింగ్ కాలేజ్ స్టేడియం వెనుక, S/F, 250 చ॥గ॥లు (29.6x76) స్థలం అమ్మకము. (నో బ్రోకర్స్), Cell: 98481 66657.

కాకినాడ స్మార్ట్‌సిటీకి అతిదగ్గర తూరంగి, కాకినాడ బైపాస్ రోడ్డుకి చేర్చి TVR గ్రూప్ వారి నూతన వెంచర్‌లో ప్లాట్లు బుకింగ్ జరుగుచున్నవి. సంప్ర: 98497 94931, 99482 82256, 96767 77931.

సామర్లకోట, పెద్దబజార్ వ్యాపారకూడలియందు దక్షిణ ఫేసింగ్‌తో 163 చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మబడును. Cont: 96688 17666.(నో బ్రోకర్స్).

కాకినాడ, రేచర్లపేట అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ దగ్గర E/Fలో 72 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. (రిజిస్ట్రేషన్ సైట్). ✆ 97132 11358, 0884 2385742.

రాజానగరం, భారతి గార్డెన్స్‌లో DTCP అప్రూవల్ కలిగి, N/F, ADB రోడ్‌ని ఆనుకుని ఉన్న 183 చ॥గ॥ ఇళ్లస్థలం అమ్మకం. Cont. Cell: 94914 46602.

కాకినాడ, గంగనాపల్లి SKS లేఅవుట్ వెనుక DTCP అప్రూవ్డ్ లేఅవుట్ 40 అ॥ రోడ్ E/Fలో 201 చ॥గ॥ (33x55) స్థలం అమ్మకం. (నో బ్రోకర్స్). ✆ 95533 21860.

Rjy - ఆటోనగర్ ఎదురుగా బీజాపురి ఆనుకొని హైవేకు అతి దగ్గరగా ఇళ్లువున్న శ్రీనివాసనగర్ W/F 150 చ॥గ॥. లోను వచ్చు క్లియర్ సేల్‌డీడ్ చ॥గ॥ రూ. 8,000. సంప్ర॥ 98483 25686.

కోలమూరులో రోడ్డును చేర్చి 700 గ॥, 650 గ॥, 150 గ॥ మరియు 3 ఎకరముల 16 సెంట్లు మొత్తంగా గాని, విడిగాకాని అమ్మకం. ✆ 99890 75379, 76599 93394.

కమర్షియల్ స్థలం
అమ్మకమునకు కలదు
DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు కాకినాడ - రామచంద్రపురం 100 ft హైవే రోడ్‌కు చేర్చి NH 216 బైపాస్‌రోడ్ జంక్షన్‌కు 2 KM దూరంలో పెనుగుదురు వద్ద రోడ్ ఫేసింగ్ స్థలం 260 చ॥గజముల నుండి 2,000 చ॥గజముల వరకు విడివిడిగా గాని, మొత్తముగా గాని అమ్మకమునకు కలదు. షోరూమ్స్, షాపింగ్‌మాల్స్ వంటి వాటికి అనుకూలం
Cont :
95531 81181
88867 58181

గోకవరానికి సమీపంలో అత్యంత తక్కువ సమయంలో (7 సం॥) అధిక ఆదాయాన్ని ఇచ్చే మలబార్ వేప పెంపక ఫామ్స్ & రిసార్ట్స్ వెంచర్ నందు అనుకూల ధరకు ఫామ్ ల్యాండ్ కొనుగోలుకు ఆసక్తి కలిగినవారు సంప్ర॥ ★ మార్కెటింగ్ & ప్రమోషన్ కొరకు అభ్యర్థులు సం॥ ✆ 83286 14353.

పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, వాడపల్లి గ్రామంలో ప్లాట్ అమ్మకమునకు కలదు. Contact Cell: 95810 55494, 95537 46222.

SHOP FOR SALE

చ॥గ॥ 78,600, కాకినాడ, జగన్నాథపురం మెయిన్‌రోడ్, W/F, 21x90, 210 చ॥గ॥ 2 షాపులు, 5 గదులు, పైన 5 గదులు, ఖాళీస్థలం మరియు తిమ్మాపురం జనచైతన్య సాయివిజయలో W/F, 270 చ॥గ॥లు డైరెక్ట్ పార్టీలు సంప్ర॥ ✆ 85558 15665.

అమలాపురం R.K. టవర్స్ నందు గల మంచి రన్నింగ్‌లో వున్న స్టేషనరీ షాపు ఫర్నీచర్/ జిరాక్స్ మెషిన్ మెటీరియల్‌తో సహా లీజ్/ అమ్మకం. కాం: 90328 22488, 79891 10355. సాయిరామ్ బుక్స్.

LEASE/RENT


RJY, దివాన్‌చెరువు కొత్త హైవేకి చేర్చి దాబాలకు గాని, గొడౌన్లకు గాని అనుకూలంగా ఉన్న షెడ్స్ వాటర్, కరెంట్ సౌకర్యాలతో లీజుకు కలవు. Cell: 99496 65045.

REPAIRS



LED, LCD లు, A/C లు ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్సు అన్ని కంపెనీలు సీనియర్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist "LED, LCD" లు గ్యారంటీగా చేయును. బాలాజీ ఎలక్ట్రానిక్స్. ✆ 74163 46036.

TOLET



TOLET Ind House At Boat Club Opp. To Ashram Public School KKD. Rent Rs.9200/-pm. Cont: 9908912588.

Suitable for Hostels, Stock Point Etc, with Goods Lift, 20 Kms from Kakinada, for Long Lease. 9494648866.

కాకినాడ, మధురానగర్ గోకులం దగ్గర 2 BHK, డైనింగ్ హాలు మరియు కార్ పార్కింగ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు. Cont: 94921 60776.

MORE CLASSIFIEDS ON PAGE NO. 12

EENADU THE WAY CLASSIFIEDS



RJY, A.V.అప్పారావురోడ్, Opp. నెతాజి స్కూల్, బాబానగర్, శ్రీ వెంకటేశ్వర హైట్స్, 3rd ఫ్లోర్, 2 BHK, లిఫ్ట్, కార్ పార్కింగ్, అన్ని వసతులతో అద్దెకు కలదు. ✆ 86392 47492.

కాకినాడ, వెంకటనగర్ శిరంగువారి వీధి, కనకదుర్గమ్మ గుడి ఎదురుసందు E/F, 2BHK ఇండివిడ్యువల్ హౌస్ (గ్రూప్‌హౌస్). అన్ని వసతులతో అద్దెకు కలదు. సెల్: 95424 93601.

జగన్నాథపురం, చిక్కాలవారి వీధి, మంచి లొకేషన్‌లోని ఇండిపెండెంట్ బిల్డింగ్‌లో 3BHK విశాలమైన, W/F, గ్రౌండ్ ఫ్లోర్ ఉద్యోగస్తులకు అద్దెకు కలదు. ✆ 94405 24182, 80747 33618.

రాజమండ్రి, తిలక్‌రోడ్, విజయ కంటి హాస్పిటల్ ప్రక్కన, ఆకుపచ్చ బిల్డింగ్, D.No. 86-15-12లో 2 B/R మరియు 1 బెడ్‌రూమ్ కలిగిన ఇళ్లు అద్దెకు కలవు. ✆ 95507 53419, 98852 77749.

RJY, లలితానగర్‌లో అన్నివసతులతో 4 గదులు, ఒక పెద్ద హాలు, వరండా 1st ఫ్లోర్ అద్దెకు కలదు. ఉమ్మడి ఫ్యామిలీకు & కమర్షియల్‌గా ఉపయోగపడును. ✆ 0883-2479114, 94912 49673.

రాజమండ్రి, A.V.A.రోడ్, శ్రీనివాస గార్డెన్స్ నందు E/F 1650 Sft. గల 3 BHK హౌస్ 1st ఫ్లోర్‌లో కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. Cont: 98480 95777.

RJY, P&T కాలనీ, రాజా థియేటర్ వెనుక, రావిచెట్టు వీధిలో G+2, 5000 Sft., కార్ పార్కింగ్, E, N/F కార్నర్ బిల్డింగ్ పూర్తిగా కాని, విడివిడిగా కాని అద్దెకు కలదు. ✆ 9989 44 1635.

2 బెడ్‌రూమ్ ఫ్లాట్ - కాకినాడ, లక్ష్మీనారాయణ కంపెనీ వీధిలో, సాయిగణేష్ రెసిడెన్సీ నందు అద్దెకు కలదు. G.విశ్వనాథ్, Contact Cell: 994 994 5588.

రాజమండ్రి, V.L.పురం, చక్రధర్ హాస్పిటల్ ప్రక్క రోడ్‌లో పిరమిడ్ బిల్డింగ్ ప్రక్కన హాలు, కిచెన్, సిట్టింగ్ రూమ్‌తో 3 B/R ఇండివిడ్యువల్ N/F బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 94932 22041.

COMMERCIAL

కాకినాడ, R.T.O. ఆఫీసు దగ్గర, సురేష్‌నగర్ రోడ్ నెం.2, చంద్ర గోవిందరాజుల వీధి కార్నర్‌లో మెయిన్‌రోడ్ ఫేసింగ్ కింద 4 షాపులు, 18 రూమ్స్, హాలు గల బిల్డింగ్ స్కూల్ హాస్టల్‌కి, కాలేజీ హాస్టల్‌కి అద్దెకు ఇవ్వబడును. ✆ 94411 70620, 94934 84999.

కాకినాడ, ఓల్డ్‌గైనేకులాపేటలో రామాలయం దగ్గర G+2 డూప్లెక్స్ హౌస్ 2400 Sft, ఆఫీసులకు మరియు గెస్ట్‌హౌస్‌లకు అద్దెకు కలదు. ✆ 91001 21227, 96762 37963.

గమనిక

కాస్సిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి చుకోవలసిందిగా పాఠకులకు సూచించ దమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటువంటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ, RTO ఆఫీసు జంక్షన్ నుండి NFCL రోడ్‌కు చేర్చి ఉన్న S/W కార్నర్ 2 అంతస్తులు (3200 Sft) బిల్డింగ్ ఆఫీసులకు, కమర్షియల్ పర్పస్ అద్దెకు ఇవ్వబడును. ✆ 98481 66668.

TOLET COMMERCIAL

రాజమండ్రి,T.నగర్, శ్యామలా థియేటర్ వెనుక వీధిలో బిల్డింగ్‌లో 1st ఫ్లోర్ & 2nd ఫ్లోర్ each 2,000 Sft. కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును.

✆ 98494 99385

పిఠాపురం మెయిన్ రోడ్‌నందు 2800 చదరపు అడుగులు పది పడకలు, ఆపరేషన్ థియేటర్ మరియు అన్ని సదుపాయాలు గల నర్సింగ్ హోమ్ అద్దెకు ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 7032111608

కాకినాడ, సర్పవరం పోలీస్‌స్టేషన్ ప్రక్క మెయిన్‌రోడ్డుకు చేర్చి ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో 10x20 లు షాపు & 1st ఫ్లోర్‌లో 20x30 లు హాలు ఆఫీసులకు, ఫైనాన్స్ కంపెనీలకు అద్దెకు కలదు. ✆ 94941 26327.

TO-LET

కాకినాడ - సర్పవరం గ్రామంలో మెయిన్‌రోడ్‌లో కమర్షియల్ బిల్డింగ్ 3 ఫ్లోర్స్ (2,700 Sft each) బ్యాంక్‌లకు / షోరూంలకు / రెసిడెన్షియల్ హాస్టల్స్‌కు/ జనరల్ స్టోర్స్‌కు అనుకూలం. మొత్తంగా గాని/ విడివిడిగా గాని అద్దెకు ఇవ్వబడును.

89194 90580
73821 42189

RJY, మంగళవారపుపేట, జగదీశ్వరి ల్యాడ్జి ఎదురుగా 300 Sftతో ఆఫీసులకు/ గోడౌన్లకు/ షాపులకు అనుకూలం గల కమర్షియల్ స్పేస్ అద్దెకు కలదు. ✆ 96116 13287.

WANTED

Required Industrial Shed Of 25000 Sft to 40000 Sft With Two Sheds for Plastic Company with Power. Looking Within 50 Kms Distance of Rajahmundry & Mandapeta Surroundings Contact: 9502930303



శ్రీసాయి ఫర్నిచర్ & హోమ్‌నీడ్స్, పాత ఫర్నిచర్ & కొత్త ఫర్నిచర్ 50% డిస్కౌంట్‌తో అమ్మకం. పాత ఫర్నిచర్ కొనబడును. Opp: SBI, కాకినాడ. ✆ 98496 34469, 73964 94444.

పాత ఫర్నిచర్, T.V., ఫ్రిజ్, బీరువాలు, మంచాలు, సోఫాసెట్, ఐరన్ గ్రిల్స్, బ్యాటరీలు, ఇన్వర్టర్స్ ఏ వస్తువైనా కొను/ అమ్మబడును. సంప్ర: రవితేజ, రాజమండ్రి. 94403 72892, కోరుకొండ: 94910 75404.

ప్రపుల్లిక పాతఫర్నీచర్ అన్నిరకాల మంచాలు, దివాన్‌కాట్స్, డ్రెస్సింగ్, డైనింగ్ టేబుల్స్, చెక్కబీరువాలు, AC, వాషింగ్‌మెషిన్స్ అమ్మబడును / కొనబడును. రాజమండ్రి Cell: 94905 33983.



FACULTY REQUIRED English & Quantitative Aptitude for Competitive Exams & Data entry Job with basic knowledge of Networking CS Institute, V.L.Puram, Rjy. ✆ 93939 86363, Interview: 26, 27 Aug.

Wanted Customer Support Executive. Qly: Any Degree & Computer Knowledge. Cont. Rajahmundry - 90103 63931 & 85198 45081.

Wanted (1) Manager, Graduate, 40 yrs above, Off. Admin exp. (2) Lady Clerk, Around 30 yrs, MS Excel, Account Exp. for Aviation Office. Danavaipeta, Rjy, Cell: 93487 12444.

Wanted MBA (HR & Marketing) as a Business Development Executive & MA (English) as a Content Writer to work with us, Who are Energetic & Highly Motivated Persons. Mail: resume.vmc@gmail.com Cont. Cell: 76749 99906.

Collection Agents for Two Wheeler Loans for Rajahmundry. Contact Cell: 95594 52434, 99594 52425.

Wanted Nurses B.Sc/ GNM/ ANM, NES, NASA, Tuni. Contact Cell: 99493 50784.

Job Openings in Airlines: Qlf: Any Graduations, Age: 18 to 28 yrs. with good Communications, Techmate. ✆ 9666696318 / 9666696085.

Sri Venkateswara Agencies, Aratlakatta, Requires Computer Billing (Tally). Cont: 97017 38555, Mail: adiraju555@gmail.com

Wanted Data Entry Operators. Skills: Typing Speed 35+ WPM, Good Commanding in English. Kkd, Cont: 0884-2388877, 97051 13200.

Wanted Experienced Lady Teachers for the Finest Pre-School in Rajahmundry. Located near GAIL Office, A.V.A. Road, Any Graduate with fluent English, Passion to teach. Little Kids and Energetic to Play with them may apply. Stress Free Work Culture, Excellent Environment, Convenient Timings. Cont: 98492 20888.

Wanted Marketing Executives. Qlf: Any Degree, Basic Computer knowledge. Contact Cell: 91828 19922, 95050 99699, Kkd.

Wanted Personal Assistant (M), Attenders (M), Drivers work at Kakinada. Cont. Cell: 98857 76555, 87902 94729.

EXPERIENCED LADY Teachers to teach Maths, PS High School & Primary all subjects. Sadhana School, Kakinada. ✆ 98482 26333.

WANTED CIVIL & Mechanical Engineers for Reputed Company. Min. Experience 5 Years. ✆ 99129 19989, 80086 23777, 97048 56666.

Part/ Full Time Job Works available for details. Contact Cell: 79958 24166, 83090 94938.

WANTED FINANCE Executives & Recovery Executives. Salary: Negotiable. Kakinada. ✆ 98492 37666, 94411 63788.

WANTED A.C, LED, Washing Machine Technician for East & West Dist. Qul: I.T.I, Diploma Electronics & Related Subjects. ✆ 79899 97441.

Sr. Accountant - Well qualified with experience in correspondence and to deal with Govt. Departments & Banks etc. for a group of Companies active in Engineering & Process fields. Interested Candidates may apply with full Bio-Data to reach before 4-9-2017 to Decon Engineers, Shed No.4, IDA, Ramanayyapeta, Kakinada-5, ✆ 2340972, 2341013.

Third i Imaging & Diagnostics, Wanted Front Office Executives. Qly: Degree, Computer knowledge. Sal: 8,000 & Lab Technicians. Kkd, ✆ 94941 54959.

WANTED Teachers (Female) for a new Pre-School, Amalapuram, Contact Cell: 83095 48677, 84998 85999.

Dentists (Exp, Freshers) required to work at Corporate Dental Hospital with its 11 Branches in Costal Andhra. Salary and free implant course. 8142381021.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

Wanted Teachers for Primary English, Maths, Social, Contact Andhra Public School, Narasaraopet, Guntur Dist., (A.P), Ph: 81427 77617, 81427 77618.

WE REQUIRE Store Incharge (MBA Qualification) 2 Senior Accountants. Good Experience & Good Salary. Jain Silk Palace, Nr. Apollo, Main Road, Kkd.

Wanted Physics Teacher to teach 6th, 7th, 8th. Bhashyam School, Santhinagar, Kakinada, Contact Cell: 98485 36938.

HOTEL SVN GRAND Wanted Front Off. Asst., Bell Boys, Housekeeping Maid, Lady Guards, Waiters. Cont. No: 96663 01303, Email us: hrkkd@svnhotels.in

Wanted Civil Supervisor with 1 Year experience for Construction of Individual House at Sambamurthy Nagar, Kkd. ✆ 73963 34145.

Walk in Interview 28 Aug. 2017 (11 am), Social Faculty (VI to X), Maths Faculty (I to V). Nath Vidya Niketan, Opp. SKBR, Amp, ✆ 90591 90503.

DTP ఆపరేటర్ (ఫోటోషాప్, పేజ్‌మేకర్‌లలో తెలుగు & ఇంగ్లీషు టైప్ స్పీడ్‌గా డిజైన్ చేయాలి). ఫ్రెషర్స్ కూడా రావచ్చు. మణికర్ణం యాడ్స్, కాకినాడ. సెల్: 90107 52297.

వర్క్ ఫ్రం హోమ్ (పార్ట్/ఫుల్ టైమ్) వెల్‌నెస్ ఇండస్ట్రీలో వెల్‌నెస్ కోచ్‌లుగా పనిచేయుటకు కావలెను. 18 సం॥లు నిండిన అందరూ అర్హులే. ట్రైనింగ్ ఇవ్వబడును. సం॥ Rjy. ✆ 97058 77799.

హైదరాబాద్‌లో అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు/ బేబీకేర్ చిన్నపిల్లలను చూసుకొనుటకు కేర్‌టేకర్స్/ ఆయమ్మలు/వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం: 12,000/- నుండి 15,000/- వరకు. నర్సులకు ANM, GNM, B.Sc జీతం: 20,000/- నుండి 25,000/- వరకు Age: 25+35Y, 1 సం॥ Exp ఉండాలి. ఏజెంట్స్ కూడా సంప్రదించగలరు. కూకట్‌పల్లి. ✆ 9963489661/ 9966568882

STATE BANK LIFEలో రిక్రూట్‌మెంట్ జరుగుచున్నది. ప్రాముఖ్యత: 35 సం॥ పైబడిన వారికి, రిటైర్డ్, VRS, హోస్టల్ ఏజెంట్స్ మాత్రమే, P/F, 20,000 - 50,000 సంపాదించుకునే అవకాశం. మేనేజర్, Rjy, ✆ 92466 53330.

10th నుండి డిగ్రీ అర్హత గల యువకులకు ఉద్యోగ అవకాశం. వయస్సు: 18 to 28 సం॥, సంపాదన 10 వేలు, ఫ్రీ హాస్టల్ కలదు. ✆ 90104 42100, 0884 - 6588865.

చిన్నపిల్లల ఆసుపత్రినందు NICUలో పనిచేయుటకు ANM/GNM చేసిన అనుభవం ఉన్న నర్సులు కావలెను. సిద్దార్థ చిల్డ్రన్స్ క్లినిక్, కాకినాడ. ఫోన్: 2364858, 94406 94269.

కాకినాడ, సర్పవరం జంక్షన్, సూర్య హాస్పిటల్ ప్రక్కన ఆరోగ్య మెడికల్స్‌నందు సీనియర్ సేల్స్‌మెన్స్, ఫిల్ ఉమెన్స్ కావలెను. సీనియారిటీకి తగ్గ జీతం. డా॥ చిన్నిబిల్లి సత్యనారాయణ, ఫోన్: 0884-2346677.

అర్జెంటుగా హోటల్ & ప్యాకరీ లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. ఇంటి పనిచేయుటకు లేడీస్ కావలెను. జీతం+ ఫ్రీ వసతి, మర్రిపూరం, వినుకొండ, గుంటూరు, హైదరాబాద్. ఏరియా కొరకు 9440050036/ 9676826433/ 9502075509

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో వృద్ధులు, మంచాన ఉన్నవారికి సేవచేయుటకు సేవాభావంగల ఆడ/ మగవారు కావలెను. మంచి జీతం+ భోజనం+ వసతి. ✆ 95420 47788, 96032 03355.

రాజమండ్రి, T.నగర్‌లోని శ్రీ దేవి సంతోషి మిల్క్ డెయిరీ నందు పనిచేయుటకు యువతి, యువకులు విద్యార్హత లేదు కావలెను. Cont. Cell: 92466 55005, 92465 50443.

సరైన ఉద్యోగం కోసం సమయం & డబ్బు వృథా చేస్తూ అలసిపోయారా? కేవలం 3 నెలల్లో ప్రముఖ కంపెనీలలో ఖచ్చితంగా ఉద్యోగం పొందేందుకు Grow శిక్షణలో జాయిన్ అవ్వండి. లేదా www.grow.org.inలో మీ పేరు నమోదు చేసుకోండి. RJY-91777 54681, KKD-84999 03308.

COLGATE డిస్ట్రిబ్యూటర్ వద్ద పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. కాకినాడ వారికి మాత్రమే. ఫోన్: 99126 98225, 90592 00085.

అమరావతి టౌన్‌షిప్, పెద్దాపురంనందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & టీమ్‌లీడర్లు కావలెను. Contact Cell: 90003 25359.

రాజమండ్రి రైల్వే పార్సిల్ ఆఫీస్ ఎదురుగా గల సిరి గెస్ట్‌హౌస్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ కావలెను. రాజమండ్రివారు మాత్రమే సం॥ రత్నం ఎంటర్‌ప్రైజెస్, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్‌స్టాండ్, రాజమండ్రి.

రాజమండ్రి ఆటోకన్సల్టెన్సీలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ & అకౌంటెంట్ (F) లేడీ కావలెను. Contact Cell: 93922 66888, 93922 77888.

కాకినాడ మరియు రాజమండ్రిలో ప్రముఖ బ్యూటీపార్లర్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన బ్యూటీషియన్, రిసెప్షనిస్ట్ కావలెను. Kkd: 91336 01514, Rjy: 96527 28996.

ముసలివారికి, మంచానఉన్న వారికి సేవలు చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం+వసతి+జీతం. ✆ 91216 39596, 90630 10428.

చౌదరి హోంకేర్‌సర్వీస్ హైదరాబాద్‌లో ఓల్డేజ్‌హోంలలో, ఇండ్లలో, వృద్ధులకు సేవచేయుటకు, వంట చేయుటకు, పిల్లలని చూసుకోవటానికి (స్త్రీ/పు) పనివారు కావలెను. సంప్ర॥✆ 7075455533/ 7893578818.

ప్రముఖ స్లిమ్మింగ్ కంపెనీ రాజమండ్రి బ్రాంచి కొరకు సేల్స్ కౌన్సిలర్ కావలెను. మంచి జీతం+ ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్. ✆ 8247207574.

శ్రీ సాత్‌ఇండియా ఓల్డేజ్ హోమ్‌లో ముసలివారికి, పేషెంట్లకు సేవ చేయుటకు 1 సం॥ అనుభవం, 20-35 సం॥ వయస్సుగల స్త్రీ/పు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీతం: 10 వేలు. హుకుంపేట, రాజమండ్రి. ✆ 77308 88377, 99851 25809.

సిర్పిసాయివృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ ఆఫీస్ అసిస్టెంట్స్, లేడీ కేర్‌టేకర్స్, నర్సులు, డ్రైవర్స్ ఆయాలు భార్యభర్తలు కావలెను. 9246585901/ 9391036931

Rjy-గోదావరి అర్బన్ మల్టీస్టేట్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం లేకపోయినా ప్రాధాన్యత. సంప్ర॥ 98498 55744.

ద్వారపూడి శ్రీ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శివాలయంలో వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పనిచేయుటకు అర్చకులు కావలెను. వేంకటేశ్వర స్వామి వార్కి నైవేద్యం వండుటకు వంటవారు కావలెను. అలాగే దేవాలయంలో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్ కావలెను. శ్రీ శరణు అయ్యప్ప సమాజ సంఘం, కరకరాలు నగర్, ద్వారపూడి. Cell: 93901 43759.

గౌతమి మెటల్ రోలింగుమిల్సు, దివాణ్‌చెరువు. మా కంపెనీలో మినిడోర్ స్టీరింగ్ ఆటో నడుపుటకు డ్రైవరు కావలెను. అనుభవం కలవార్కి ప్రాధాన్యం. సంప్ర॥ ఫోన్: 93979 09160.

Wanted నర్సింగ్ స్టాఫ్ ప్రిఫరబుల్ ఎక్స్‌పీరియన్స్. సంప్ర॥ Ph: 0883-2465533, Contact Cell: 99897 94713.

ప్రముఖ TV 11 న్యూస్ చానెల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్లు, & ఫ్రాంచైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్లు కావలెను. ✆ AP: 8639000084/ 7993704937/ TS: 8142322214/ 53.

గుంటూరు ప్రముఖ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు లేడీసవంట మాస్టర్ & లేడీ హెల్పర్స్, పనివారు కావలెను. ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. Q:10th, ఇంటర్ ఫ్రీరూమ్, ఫ్రీ మీల్స్ ✆ 95506 80098.

TATA ACE (సిమెంట్ లోడు) నడుపుటకు డ్రైవర్ కావలెను. Contact Cell: 82476 60077.

విజయవాడలో ఆఫీసర్‌కి ఇంట్లోఉండి ఇంటిపని, వంటపని చేయుటకు Female పర్సనల్ సెక్రటరీ కావలెను. రూం+ భోజనం, జీతం: 15,000/- ✆ 99898 19753.

పిఠాపురం, సివిల్ ఇంజినీర్స్ ఆఫీస్‌నందు పనిచేయుటకు Autocad, 3D Maxలో అనుభవంగల డిప్లొమా ఇంజినీర్స్ కావలెను. ✆ 95428 02666, 70954 93669.

రాజమండ్రిలో మా సంస్థనందు పనిచేయుటకు మార్కెటింగ్ కమ్ డెలివరీ బోయ్స్ కావలెను. Contact Cell: 88855 59592, 99484 22644.

కాకినాడ, నాగమల్లితోట జంక్షన్‌లో Medical Institute నందు పనిచేయుటకు మార్కెటింగ్ బాయ్స్ కావలెను. Accommodation Free. ✆ 96669 21188, 89085 45979.

కాకినాడ, సర్పవరంలో SMP Bajaj నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ 10 Nos. కావలెను. Walk-in on Monday. Opp: Spencer Plaza, Sarpavaram, Kakinada, Cell: 93913 11999.

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైదరాబాద్ ✆ 9502192727, 9000165899.

హైదరాబాద్, తులసాన్ Pvt. Ltd. నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qul: డిగ్రీ, MBA. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 88869 18881, 99669 55584.

హెల్పర్లు మరియు వాటర్ వాష్ అభ్యర్థులు కావలెను. అనుభవం ఉన్నవార్కి ప్రాధాన్యత. జీతం: రూ. 9,000/-. Cont: ఉమామహేశ్వరరావు, శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, అపోలో హాస్పిటల్ తరువాత, మెయిన్‌రోడ్, కాకినాడ.

ఏబాదరాబందీలేని ఆడ ఆయాలు, ఆడ వంటమనుషులు కావలెను. Cont: దుర్గాప్రసాద్ స్కూల్, జగన్నాథపురం, కాకినాడ-2, సెల్: 98481 99353, 93464 13672.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడ/ మగవారు కావలెను. జీ: 9 వేలు, భో+వసతి ఫ్రీ. ✆ 70320 25222.

బిక్కవోలులో ప్రముఖ పౌల్ట్రి నందు పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది-2, ఆఫీసు స్టాఫ్ (క్లర్క్స్)-2 కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. అభ్యర్థులకు కనీస కంప్యూటర్ నాలెడ్జ్ కల్గి ఉండవలెను. Contact: 89853 34939.

రాజమండ్రిలో ప్రముఖ రియల్ఎస్టేట్ ఆఫీసునందు ఆఫీస్ అసిస్టెంట్ (జీతం) & టెలికాలర్(F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (జీతం + ఇన్సెంటివ్స్) కావలెను. సంప్ర॥ 92480 79789.

భట్నవిల్లిలో వాసవి ఎంటర్‌ప్రైజెస్ నందు ఆక్వా ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. స్త్రీలు మాత్రమే. అనుభవంగల వారికి ప్రాధాన్యత. Cont: 95506 53668.

అమలాపురం Suzuki షోరూం నందు పనిచేయుటకు Sales Executives కావలెను. శాలరీ: 9,000/- అనుభవం వున్నవార్కి ప్రాధాన్యత. 08856-234256.

రామచంద్రపురం శ్రీవిజయదుర్గ జాబ్ ప్లేస్‌మెంట్ ద్వారా ప్రైవేట్ కంపెనీలలో, బ్యాంకులలో ఉద్యోగ అవకాశములు కలవు. అర్హత: 10th to M.B.A. గమనిక: ఇంటర్వ్యూలు: తేది. 27-8-2017 - 28-8-2017, 10 a.m. to 5 p.m. సంప్రదించండి. సెల్: 91330 60118, 83672 02038

★★బిజినెస్ లాంటి జాబ్, డైలీ, మంత్లీ 9% కమీషన్, టార్గెట్ పూర్తి చేస్తే లేబర్ యాక్ట్ సౌకర్యాలు. వ: 18 నుండి 72 (స్త్రీలు/ పురుషులు). రియల్‌ఎస్టేట్, మ్యారేజ్‌బ్యూరో ప్రసాద్. ✆ 73823 72672.

ప్రముఖ కం॥లో సూపర్‌వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + బో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ (DSA)కి పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, ఏజెంట్స్ కావలెను. P/F, Sal/ కమీషన్ బేస్. ✆ 99493 73676.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC, BCలు కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. వయస్సు: 30 సం. - 50 సం., చదువు: 10th - డిగ్రీ, నాగోలు. ✆ 95051 24000, 95051 25000.

ప్రముఖ డాక్టర్‌గారి ఇంటిలో పనిచేయుటకు 18 సం॥ నుండి 25 సం॥లోపు అమ్మాయి కావలెను. జీతం: 5 వేలు - 7 వేలు, ఉచిత వసతి + భోజనం. Cell: 99664 72999.

కాకినాడలో హోమియో హాస్పిటల్ నందు పనిచేయుటకు ఇంటర్, ANM పాసైన M/F అభ్యర్థులు కావలెను. Contact Cell: 98482 11604.

కాకినాడ స్మార్ట్‌సిటీ నందు నూతనంగా ప్రారంభించుచున్న మల్టీక్యుసైన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు తగిన అనుభవం కలిగిన ఇండియన్, చైనీస్, తందూరీ కుక్స్, వెయిటర్స్, కెప్టెన్స్ మరియు లేడీస్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Contact Cell: 98480 76173.

AIRTEL ఆఫీస్‌లో టెలికాలర్స్ P/F 10 మంది (F) కావలెను. జీతం + ఇన్సెంటివ్స్, ఇంటర్వ్యూ: 28 to 31. బిజిలీ ఐస్ ఫ్యాక్టరీ ఎదురుగా, అపోలో పైన కోరుకొండ రోడ్, Rjy, ✆ 95731 69089.

రాజమండ్రిలో గల హాస్టల్‌నందు పనిచేయుటకు ఆడ వంట మనుషులు మరియు హెల్పర్స్ కావలెను. Contact Cell: 91601 31444.

ఇంట్లోఉంటూ ఇంటిపని, వంట బాగా చేయగల ఏ బాదరబందీలేని ఆడపనిమనిషి కావలెను. వసతి+ భోజనం+ జీతం. విజయవాడ, ✆ 95058 57915.

న్యూస్ ఇండియా రాజకీయ, సామాజిక, సంచలన జాతీయ మాసపత్రికకు జిల్లా రిపోర్టర్లు/ సిటీ/ పట్టణ రిపోర్టర్లు యాడ్ ఏజెంట్లు/ ఫ్రాంచైజీలు కావలెను. ✆ 9177911069/ 9492114052

ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు చైనీస్ మాస్టర్ & ఇండియన్ మాస్టార్, వెయిటర్స్ కావలెను. రాజమండ్రి, Cont: 82977 18999, 95025 19930.

RJY, దివాన్‌చెరువు IOCL పెట్రోల్ బంకులో పనిచేయుటకు పంపుబాయ్స్ & గరల్స్ కావలెను మరియు అకౌంట్ మేనేజర్ (35 సం॥ పైబడివారు) కావలెను. ✆ 93476 49555, 99492 69525.

అర్జంటుగా కావలెను Rjy, KKD (ఈస్ట్, వెస్ట్) ఏలూరు, విజయవాడ ప్రైవేటు కంపెనీలలో అసిస్టెంట్ మేనేజర్లుగా పనిచేయుటకు 10th to MBA బి.టెక్ జీ: 15,000/- - 35,000 ✆ 95023 44908/ 88854 94861.

రాజమండ్రిలో ప్రముఖ షోరూంనందు సేల్స్ & క్యాషియర్ పనిచేయుటకు అనుభవంగల అభ్యర్థులు కావలెను. Cont: 97045 30400.

విశాఖపట్నంలో గల ప్రొఫెషనల్ బ్యూటీపార్లర్ నందు పనిచేయుటకు హెయిర్ డ్రెస్సర్స్, లేడీ బ్యూటీషియన్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 9908530355.

Reo Milk needs Salesmen at RJY with Two Wheelers for Part Time Work. Salary, Incentive & Petrol. ✆ 91333 44570.

ఎయిర్‌టెల్‌లో సేల్సు బుకింగ్ కొరకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ తుని, తొండంగి, కోటనందూరు, శంఖవరం, రౌతులపూడి మండలాలలో చేయుటకు కావలెను. Q: 10th Pass, జీతం: 8,000+2,000/- ✆ 97036 65545, 91000 11153.

MARKETING / SALES

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

FACULTY / TEACHERS

WANTED EXPERIENCED High School Teachers for all Subjects. Contact: Akshara School, Razole, Ph: 08862 220375.

Wanted Teachers P.S., N.S. work at School, Kakinada. Contact Cell: 98857 76555, 87902 94729.

ACCOUNTING

ట్యాక్స్ పనులను (Business Accounts, GST, TDS, ESI, PF) రాజమండ్రిలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. ✆ 9292959527.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Coporate Homeopathy Clinic Best Salary with Accommodation Cont. Cell: 9052542325



2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గల 12 రోజులు. సిద్ధి వినాయక, ద్వారక, సోమనాథ్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

కావేరి పుష్కరాలు శ్రీరంగం, రామేశ్వరం + 30 క్షేత్రాలు, సెప్టెంబర్ 15న AC యాత్ర, సెప్టెంబర్ 4న గోవాబీచ్ + కర్ణాటక శ్రీరంగపట్నం + 20 క్షే॥ AC యాత్ర. లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

7 రోజుల కర్ణాటక కావేరి పుష్కరయాత్ర 17-09-17 రైలులో ప్రారంభం. బెంగుళూరు, మైసూర్, శ్రీరంగపట్నం, తలకావేరి, సుబ్రమణ్య, ధర్మస్థల, ఉడిపి, శృంగేరి, మురుడేశ్వర్, మూకాంబిక, గోకర్ణ అన్ని సదుపాయాలతో రూ. 7,695/- శ్రీ యతిరాజా ట్రావెల్స్ ✆ 9848137889.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. 3-59 పైసలు
★ గోదావరి జోన్ రైతు ధర రూ. 3-59 పైసలు

ఉద్యమాన్ని ఉద్ధృతం చేయాలి

కాపు సంఘాల నాయకులకు ముద్రగడ పిలుపు



కిర్లంపూడిలో ఐకాస, కాపుసంఘాల నాయకులు, మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం

కిర్లంపూడి, న్యూస్‌టుడే: ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాలని కాపు సంఘాల నాయకులకు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పిలుపునిచ్చారు. శనివారం 32వ రోజు ఐకాస, కాపు సంఘాల నాయకులు, మహిళలతో కలిసి పాదయాత్రకు ముద్రగడ బయలుదేరారు. వీరిని గేటువద్ద పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే బైటాయించి ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరసన కొనసాగించారు. విజయనగరం జిల్లా సాలూరు ఎమ్మెల్యే పి. రాజన్నదొర, శ్రీకాకుళం జిల్లా రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు ముద్రగడను కలిసి సంఘీభావం ప్రకటించారు. కాపులలోనూ ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని, వారికి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు నియోజకవర్గం నుంచి కాపు సంఘం నాయకులు జల్లా రామకృష్ణ, సోమశేఖర్ ఆధ్వర్యంలో బస్సులు, ఇతర వాహనాలలో భారీ సంఖ్యలో కిర్లంపూడి చేరుకున్న కాపు నాయకులు ర.భ. రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన కాపు సంఘం నాయకులు కట్టమూరి శ్రీనివాసరావు తదితరులు కాపులను తక్షణమే బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాజోలు నియోజకవర్గం నుంచి సెంట్రల్‌బ్యాంకు డెరెక్టరు అడబాల నాగేశ్వరరావు, మంగెన నాగభూషణం, రావి అంజనేయులు, నామన నాగభూషణం తదితరుల ఆధ్వర్యంలో భారీసంఖ్యలో కాపులు కిర్లంపూడి చేరుకున్నారు. పిగన్నవరం మండలం బోడపాటివారిపాలెం గ్రామం నుంచి కిర్లంపూడి చేరుకున్న కాపు సంఘం నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాకు చెందిన కాపు న్యాయవాదుల ఐకాస నాయకులు పేపకాయల రామకృష్ణ ఆధ్వర్యంలో ముద్రగడను కలిసి సంఘీభావం ప్రకటించారు. కిర్లంపూడి ఏనుగువీధి ప్రధాన కూడలిలో కాపుసంఘం నాయకులు, మహిళలు భారీసంఖ్యలో రోడ్డుపై బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులకు అన్యాయం చేస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. జీవో నెంబరు 30 చెత్త జీవో అని దానిని బుట్టలో పడేశామని చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తాను ఇవ్వబోయే జీవోను తరువాత వచ్చే ప్రభుత్వం పక్కన పడేసే పరిస్థితి రాదని చెప్పలేమని ఆ పరిస్థితి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఐకాస రాష్ట్ర కోకన్వీనరు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ పోలీసు అధికారులు ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించకపోతే తిరగబడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐకాస రాష్ట్రనాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆరేటి ప్రకాష్, గౌతు స్వామి, గుండా వెంకటరమణ, గుపు అచ్చుతరామయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

నాట్లు వేసిన 20 రోజుల తర్వాత..

కాంప్లెక్స్ ఎరువు వేయడం వల్ల ప్రయోజనం లేదు

అయినవిల్లి, న్యూస్‌టుడే: సార్వా నాట్లు వేసిన 20 రోజుల తర్వాత జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రైతులు వరి చేలకు కాంప్లెక్స్ ఎరువులు అందిస్తున్నారని, దీనివల్ల ఎటువంటి ప్రయోజనం లేదని వ్యవసాయశాఖ జిల్లా సంయుక్త సంచాలకుడు కె.ఎస్.వి. ప్రసాదు పేర్కొన్నారు. అయినవిల్లి మండలం విలసలో సార్వా వరి పొలాలను స్థానిక వ్యవసాధికారులు, రైతులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాట్లు వేసిన పొలాలకు ఏ ఎరువులు వేశారు, ఎంత మోతాదులో వేశారనే అంశాలను ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై కొంతమంది రైతులు నాట్లు వేసిన 20 రోజుల తర్వాత కాంప్లెక్స్ ఎరువులు వేశామని రైతులు వివరించడంతో ప్రసాదు స్పందిస్తూ నాట్లు వేసిన సమయంలోనే మాత్రమే కాంప్లెక్స్ ఎరువులు వాడాలి తప్ప ఇప్పుడు వేసినా ఎంత మాత్రం చేలకు ఉపయోగం ఉండదని స్పష్టం చేశారు. ప్రధానంగా పొటాష్ ఎరువును సార్వాలో తప్పని సరిగా రెండు దఫాలుగా అందిస్తే చీడపీడలు రాకుండా కాపాడుకోవచ్చునని, అలాగే దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని జేడీఏ వివరించారు. ప్రస్తుతం సార్వా చేలల్లో అక్కడక్కడ తాటాకు తెగులు కనబడుతోందని, దీని నివారణకు ఫ్రొఫెనోఫాస్ రెండు ఎమ్.ఎల్ లీటరు నీటికి కలిపి పిచ్చికారి చేయాలని ఆయన సూచించారు. అలాగే మరి కొన్ని పొలాల్లో ఆకు నల్లి ఉన్నట్లుగా గుర్తించామని, దీని నివారణకు నీటిలో కరిగే గంధం పొడి 50 శాతం మందును లీటరు నీటికి 3 గ్రాములు కలిపి పిచ్చికారి చేయాలన్నారు. జిల్లాలో సార్వా వరి ఆయకట్టులో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం వారం రోజుల్లో చేపడతామన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి జి. కుమార్‌బాబు, సిబ్బంది, రైతులు ఉన్నారు.

'కశ్యప పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

కరప, న్యూస్‌టుడే: బ్రాహ్మణ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న కశ్యప పింఛను పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబరు 15వ తేదీ వరకు గడువు పెంచినట్లు ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనంద సూర్య తెలిపారు. శనివారం ఆయన మండల కేంద్రం కరపలో పర్యటించి స్థానిక విలేకర్లతో మాట్లాడారు. బ్రాహ్మణుల అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామన్నారు. ఒంటరి బ్రాహ్మణ మహిళలకు నెలకు రూ.1000, వృద్ధాశ్రమాల్లో ఉంటూ నెలకు ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్ తీసుకునే వారికి నెలకు మరో రూ.2వేలు చొప్పున కశ్యప పథకంలో ఇస్తామన్నారు. అర్హులైనవారు ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆనందసూర్య సూచించారు. కార్యక్రమంలో డీసీలు కామేష్, రాణిశ్రీనివాస్, కో ఆర్డినేటర్లు సాంబశివరావు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

28న ప్రజావాణి రద్దు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి(గ్రీవెన్స్) రద్దు చేసినట్లు కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమై ఉంటారని, దీంతో ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు 'ఈనాడు పెళ్లిపందిరి.నెట్' వధూవరుల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

దానవాయిపేట(రాజమహేంద్రవరం): ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాల అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవడం కోసం 27వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించవచ్చు. **చిరునామాలు:** రాజమహేంద్రవరం: ఈనాడు ఆఫీస్, డోర్.నం. 6-5-5, ఇన్నీసుపేట, శ్యామల టాకీస్ ఎదురుగా, ఫోన్: 8008551135. కాకినాడ: ఈనాడు ఆఫీస్, డోర్ నెం. 2-31-9, పద్మజ కాంప్లెక్స్, బృందావన్ స్ట్రీట్, శ్రీనగర్ భానుగుడి జంక్షన్, ఫోన్ 8008550135. రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు, వరుడుల ఏదైనా ఒక ఐడీ ప్రూఫ్ (ఆధార్ కార్డు/ ఓటరుకార్డు/డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్టు) తప్పక వెంట తీసుకురాగలరు. అలాగే వరుడు లేదా వధువుకు సంబంధించిన ఫొటో వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరు వారికి నిర్ణీత రుసుంతో ప్యాకేజీలు సైతం లభ్యమవుతాయి.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

కరప, న్యూస్‌టుడే: వ్యవసాయంతో పాటు రైతులకు చేదోడువాదోడుగా నిలిచేది పాడిపోషణే. కాలానుగుణమార్పులకు అనుగుణంగా రైతులు అప్రమత్తంగా ఉండి సకాలంలో పాడి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ డా.వెంకటేశ్వరరావు సూచించారు. ఆయన శనివారం మండల కేంద్రం కరపలోని స్థానిక పశువుల ఆసుపత్రిని సందర్శించి కరప ఏడీ రూపకళ ఆధ్వర్యంలో గాలికుంటువ్యాధి నివారణ టీకా శిబిరాన్ని ప్రారంభించారు. సెప్టెంబరు 25వ తేదీ వరకు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి పాడిపశువుకి గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయించేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాలికుంటువ్యాధి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా జిల్లాలో సుమారు 8లక్షల పశువులకు గాలి కుంటువ్యాధి నివారణకు టీకాలు వేయడానికి వైద్య సిబ్బందిని సర్వం సిద్ధం చేశామన్నారు. జిల్లాలో 1250ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 560 ఎకరాల్లో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని కావాల్సిన రైతులు ముందుకు వచ్చి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అరట్లకట్ట, నడకుదురు, వేళంగి పశువైద్యాధికారులు బి.రంజిత్‌సింగ్, బి.శివప్రసాద్, బి.ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.

రోబోటిక్ శస్త్రచికిత్స నొప్పిలేని విధానం

రాజానగరం(గ్రామీణం), న్యూస్‌టుడే: రోగి శరీరంపై ఎటువంటి కోత లేకుండా, కనీసం రోగిని తాకకుండా సర్జరీ పూర్తిచేయగల విధానాల్లో అత్యంత అధునాతనమైనది రొబోటిక్ విధానమని వట్టికూటి టెక్నాలజీస్ సంస్థ మేనేజర్ కిరణ్‌కుమార్ అన్నారు. ఈ విధానంపై సర్జన్‌లు, సర్జికల్ విద్యార్థులకు అవగాహన కల్పించడానికి శనివారం రాజానగరంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలకు రోబోటిక్ శస్త్రచికిత్స యూనిట్‌ను తీసుకొచ్చారు. ఈ పరికరానికి ప్రచారం కల్పిస్తున్న వట్టికూటి సంస్థ మేనేజర్ కిరణ్ కుమార్ ఈ విధానం వల్ల కలిగే ఉపయోగాలను సర్జన్‌లకు, విద్యార్థులకు వివరించారు. రక్తస్రావం, నొప్పి, ఇన్‌ఫెక్షన్‌లకు అవకాశం లేని విధంగా గంటల్లోనే రోగిని డిశ్చార్జి చేయగల అవకాశం ఈ రోబోటిక్ పద్ధతి ద్వారా సాధ్యమన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని సర్జన్‌లను ఈ విధానం ఆకర్షిస్తోందన్నారు. రోబోటిక్ సర్జరీ అంటే రోబోలు సర్జరీలు చేయవన్నారు. వైద్యుల పర్యవేక్షణలో రోబోటిక్ యంత్రాల ద్వారా సర్జరీ జరగుతుందన్నారు. ఇటువంటి పరికారాలు భారతదేశంలో 54 ఉన్నాయన్నారు. తెలుగు రాష్ట్రాలలో హైదరాబాద్‌లో 6, విశాఖపట్నంలో ఒక యూనిట్ ఉందన్నారు.

ఐఎన్‌ఏ అధ్యక్షుడికి జాతీయ అవార్డు

కడియం, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా నర్సరీ మెన్ (ఐఎన్‌ఏ) అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం శనివారం దిల్లీలో జరిగిన నేషనల్ అగ్రిప్రెన్యూర్స్ సమ్మిట్‌లో నర్సరీ రంగంలో చేసిన విశేష కృషికిగాను జాతీయ అవార్డును అందుకున్నారు. నెదర్లాండ్ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఆనంద్‌కృష్ణన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను, అవలంబించాల్సిన అధునాతన సాంకేతిక పద్ధతుల గురించి ఈ కార్యక్రమంలో ప్రధానంగా చర్చించారు. వ్యవసాయ రంగ ఉన్నతికి కృషి చేస్తున్న పలువురు నిష్ణాతులకు ఈ జాతీయ పురస్కారాన్ని అందించారు. నర్సరీ రంగానికి వస్తు సేవల పన్ను మినహాయింపు, రైతుల సమస్యలను నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, దేశవ్యాప్తంగా నర్సరీ రైతులందరినీ కలుపుకుపోవడం ద్వారా కడియం నర్సరీ రంగాన్ని దేశ విదేశాల్లో గుర్తింపు తీసుకురావడంలో సుబ్రహ్మణ్యం కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, నర్సరీరంగ నిపుణులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



అవార్డును అందుకుంటున్న పల్ల సుబ్రహ్మణ్యం

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	8,600
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	10,000
గటగట	6,000
కొత్తకాయ:	
గండేరా	9,500
గటగట	6,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	7,000 -7,500
కొత్త(పచ్చి)కాయ	8,000-8,200
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	2100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	400	200
చక్రకేళి (తెలుపు)	400	150
చక్రకేళి (ఎరుపు)	600	300
అమృతపాణి	400	250
భుషావళి	250	100
దేశవాళి (కూరఅరటి)	350	100

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)

ఫారంరేటు	84-00
రిటైల్ లైవ్	99-00
డ్రెస్డ్	139-00
స్కిన్‌లెస్	163-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్ -	620	42 కౌంట్ -	390	63-70 కౌంట్ -	310
25 కౌంట్ -	520	43-45 కౌంట్ -	380	73-80 కౌంట్ -	290
30 కౌంట్ -	450	46-47 కౌంట్ -	370	83-90 కౌంట్ -	270
32 కౌంట్ -	430	50 కౌంట్ -	360	93-100 కౌంట్ -	250
40 కౌంట్ -	410	51-60 కౌంట్ -	330		

అయ్యో.. 'పాప'ం

రాత్రంతా పిచ్చిమొక్కల్లో పసికందు ఆక్రందన

గంగవరం, న్యూస్‌టుడే: కొత్తాడ పంచాయతీలోని యర్రంపాలెం గిరిజన గ్రామంలోని గిరిజన ప్రాథమిక పాఠశాల వెనుక తుప్పల్లో కొద్ది గంటల ముందు జన్మించిన శిశువును శనివారం ఉదయం స్థానికులు గుర్తించారు. పాఠశాల వెనుక చెరువు వద్ద నుంచి ఏడుపు విన్న మూడో తరగతి చదువుతున్న శారపు జశ్వంత్‌కుమార్ దొర స్థానికులకు సమాచారం అందించాడు. పిల్లి పిల్లలు అనుకుని తొలుత పట్టించుకోలేదు. తరువాత ఏడుపు ఎక్కువ కావడంతో అక్కడికి వెళ్లి చూడగా.. కొద్ది గంటల క్రితం జన్మించిన ఆడ పిల్ల తుప్పల్లో కనిపించింది. గ్రామానికి చెందిన కొందరు మహిళలు ఇంటికి తీసుకువెళ్లి ఒడ్డుకోసి స్నానం చేయించారు. ఈ విషయాన్ని సర్పంచి కారం పరమేశుదొర ఐసీడీఎస్ అధికారులకు చేరవేశారు. గంగవరం ఐసీడీఎస్ సీడీపీవో జి.ఉషా వైద్యసిబ్బందితో గ్రామానికి వెళ్లి బిడ్డను గంగవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యాధికారి భవానీశంకర్ తహసీల్దార్ జి.చిన్నారావు, ఎస్ఐ రామలింగేశ్వరరావు సమక్షంలో సీడీపీవోకు అప్పగించారు. బాలికను కాకినాడ శిశు సంరక్షణ విభాగం అధికారులకు అప్పగించనున్నట్లు చెప్పారు. గుర్తుతెలియని మహిళ పాఠశాలలో ప్రసవం తరువాత బిడ్డను తుప్పల్లో పడేసి వెళ్లిపోయినట్లు అక్కడి రక్తపు మరకలనుబట్టి భావిస్తున్నారు.



పసికందుతో స్థానికులు, సర్పంచి

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

ప్రతిభ

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యునిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్కల స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు | మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.

★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

2 × 10 = 20 M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మెటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

6 × 4 = 24 M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

8 × 2 = 16 M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to: pratibhadesk@eenadu.net

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).


Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja <u>staked</u> Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was <u>to be</u> punished.
3) He is liable <u>to be</u> punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted <u>to be</u> a patriot.
2) You have to develop proper instructions <u>to be</u> given to it.
3) They are <u>to be</u> get the same place.
4) Two chlorine atoms has <u>to be</u> an s-p bond.
5) To be or not <u>to be</u> is the problem.
6) Do you like <u>to be</u> let alone?



7) Cause <u>to be</u> done.
8) Right <u>to be</u> elected and hold office.
9) If the United Nations is <u>to be</u> a universal organisation in the true sense.
10) Who are accepted <u>to be</u> a legal personality.
11) The proposition seems <u>to be</u> unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer
- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are <u>awards</u>. Rewards are things given to people for their <u>particular achievements</u>.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) <u>While</u> her sister <u>was singing</u>, she <u>was dancing</u>.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

సిద్ధివినాయకుడి ఆలయంలో..
చవితి ఉత్సవాలు ప్రారంభం


అయినవిల్లి స్వామి వారికి పండ్ల రసాలతో అభిషేకం చేసిన అనంతరం గోదావరి నీటితో అభిషేకం చేస్తున్న దృశ్యం


కాకినాడ దిగుమర్తివారి వీధిలో 18 అడుగుల నవధాన్యాలతో...

అయినవిల్లి, న్యూస్‌టుడే: కోరిన కోర్కెలు తీర్చే విఘ్ననివారకుడైన అయినవిల్లి సిద్ధివినాయకుడి ఆలయంలో చవితి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రుషి పంచమి తిథిని పురస్కరించుకుని శనివారం తెల్లవారు జాము నుంచి వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారికి విశేష పూజలు చేయించుకున్నారు. వినాయక చవితి సందర్భంగా స్వామి వారికి శుక్రవారం వివిధ పండ్ల రసాలతో అభిషేకాలు చేశారు. అనంతరం గోదావరి జలాలతో స్వామికి ప్రత్యేకాభిషేకం నిర్వహించారు. స్వామికి అంత్యంత ప్రీతి పాత్రమైన గరికతో లక్ష దుర్వార్చన చేసి గరికగడ్డి, పూలతో సుందరంగా అలంకరించారు. దూర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు సిద్ధివినాయకుడి దర్శనం కోసం రావడంతో ఈ ప్రాంతమంతా భక్తజనంతో నిండి పోయింది. దాదాపు కిలో మీటరు పొడవున భక్తులు క్యూలైనులో బారులు తీరారు. అనేకమంది భక్తులు స్వామి వారికి లడ్డూలను ప్రసాదంగా అందించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ, ఛైర్మన్ రావిపాటి బుల్లబ్బాయ్‌రాజు, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లును ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అవసరమైన సౌకర్యాలు కల్పించారు. చిన్నారులకు పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. శుక్ర, శనివారాల్లో అనేకమంది దాతలు ఆలయం వద్ద ప్రసాదం వితరణ చేశారు. అయినవిల్లి ఎస్సై షేక్‌జానీ బాషా ఆధ్వర్యంలో 30 పోలీసు సిబ్బంది ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంతోపాటు బందోబస్తు నిర్వహించారు.


'కాణిపాకం వినాయకుడు'
రాజమహేంద్రవరం జాంపేట గణేష్‌చౌక్‌లో..

రాజమహేంద్రవరం సాంస్కృతికం: శైవం-వైష్ణం రెండూ కలిపిన గణనాథుని రూపంతో 21,116 రాగి కలశాలతో అపురూపంగా విఘ్ననాయకుని ప్రతిమను రూపొందించి వైష్ణవ గణపతికి వందనం సమర్పించారు. గణపతి నవరాత్రుల సందర్భంగా రాజమహేంద్రి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పుష్కరఘాట్‌లో ఏర్పాటు చేసిన రాగి కలశాల వినాయకునికి వైష్ణవ గణపతిగా నామకరణం చేసి పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

రాజమహేంద్రవరంలో సెప్టెంబర్ 10న
గౌడ/శెట్టిబలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక

గౌడ/శెట్టిబలిజ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ రాజమహేంద్రవరంలో సెప్టెంబర్ 10న పరిచయ వేదిక నిర్వహిస్తుంది. **వేదిక:** రివర్‌బే టార్పెడో డెక్ ఫంక్షన్ హాల్, గౌతమ్ ఘాట్ దగ్గర, రాజమహేంద్రవరం. వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం. వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును. ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నెంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం. ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును. పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి. రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017. మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, డోర్ నెం. 6-5-5, ఇన్నీస్‌పేట్, శ్యామల టాకీస్ ఎదురుగా, రాజమహేంద్రవరం. ఫోన్స్ : 8008551135, విశాఖపట్నం : 8008550215, కాకినాడ : 8008550135, భీమవరం : 8008550136, తాడేపల్లిగూడెం : 8008551136, ఏలూరు : 7995002796, విజయవాడ : 8008003509. వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్ ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net


కళాకారిణిల నృత్య భంగిమ

ఆకట్టుకున్న ఆంధ్రనాట్యం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఆంధ్రనాట్యం అతి పురాతనమైన కళని, అలాంటి నృత్యానికి పూర్వ వైభవం తేవాలని నగర మేయర్ పంతం రజనీ శేషసాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రాజమహేంద్రవరానికి చెందిన కళాప్రియ నృత్య కళాక్షేత్రం, విజయవాడకు చెందిన రామకృష్ణ నృత్య కళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఆనం కళాకేంద్రంలో జరిగిన ఆంధ్రనాట్య రెండురోజుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ హాజరయ్యారు. ముందుగా విజయవాడ, హైదరాబాద్, రాజమహేంద్రవరానికి చెందిన కళాకారులు కుంభహారతితో స్వాగతం పలికారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ఈ నృత్యానికి రాజమహేంద్రవరంలో ప్రముఖ నాట్యాచార్యుడు నటరాజ రామకృష్ణ ఆద్యుడని తెలిపారు. కళాకారులంతా కలిసి రాజమహేంద్రవరంలో ఆద్రనాట్యానికి ప్రత్యేక శిక్షణ కళాశాల కావాలని వినతి పత్రం అందిస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. నాట్యాచార్యులు, సప్పా దుర్గాప్రసాద్, కళాకృష్ణ వేణుగోపాల్ తదితరులు మాట్లాడారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ఆంధ్రనాట్యంతో ఆకట్టుకున్నారు. ఉమామహేశ్వరి, శారదా, ఆచంట చంద్రశేఖర్, లంక సతీష్‌కుమార్, డా.పి.వి.బి. సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.


హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం పలుకుతున్న అర్చకులు

అంతర్వేదిలో ప్రముఖుల పూజలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.శివశంకర్, ఐఏఎస్ అధికారులు సంజయ్ గుప్తా, శ్రీనివాస రెడ్డి శనివారం దర్శించుకున్నారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వేదాశీర్వచనం పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ విశిష్టత, పురాణ గాథను తెలుసుకున్నారు.

ఓడీఎఫ్‌లో స్థానం మెరుగుపరచాలి: కలెక్టర్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాను సెప్టెంబరు నెలాఖరునాటికి బహిరంగ మలవిసర్జన రహితంగా(ఓడీఎఫ్) ప్రకటించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఆయన డివిజన్ స్థాయి అధికారులతో శనివారం దూరదృశ్య సమావేశం నిర్వహించారు. బహిరంగ మల విసర్జన రహిత ప్రక్రియలో జాతీయ స్థాయిలో జిల్లాను ముందంజలో నిలపాలని కలెక్టర్ కోరారు. దేశంలో 671 జిల్లాలు ఉన్నాయని, ఓడీఎఫ్‌లో జిల్లా 266వ స్థానంలో ఉందన్నారు. ఈ సంఖ్యను మరింత మెరుగుపర్చటానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో 509 గ్రామాల్లో సెప్టెంబరు నెలాఖరునాటికి నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. అనంతరం ఆయన ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్లకు సంబంధించి లబ్ధిదారులు రుణాలపై సమీక్షించారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలు బ్యాంకులకు పంపాలని ఆదేశించారు. వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. విద్యాశాఖపై సమీక్షించారు. జాతీయ సాధన సర్వేలో భాగంగా 3, 5, 8 తరగతుల విద్యార్థుల సామర్థ్య పరిశీలన పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రతీ మండలంలో మూడు పాఠశాలలను ఎంపిక చేయాలని ఆదేశించారు. నవంబరులో ఈ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. సమావేశంలో రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్(ఇన్‌ఛార్జి) విజయరామ రాజు, రంపచోడవరం ఐటీడీఏ పీవో దినేశ్ కుమార్, చింతూరు ఐడీటీఏ పీవో చినబాబు, శిక్షణ కలెక్టర్ ఆనంద్, సంయుక్త కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హరితాంధ్రప్రదేశ్ నిర్మాణంలో పాలుపంచుకోవాలి

దివాన్‌చెరువు(రాజానగరం), న్యూస్‌టుడే: ప్రకృతి సమతుల్యత కోసం విస్తృతంగా మొక్కలు నాటి, సంరక్షించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీశాఖా మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. దివాన్‌చెరువు రిజర్వ్ ఫారెస్ట్‌లోని పుష్కరవనంలో శనివారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలన్నారు. స్వచ్ఛమైన గాలి, నీరు భవిష్యత్తు తరాల వారికి అందించాలంటే మొక్కలు విరవిగా నాటాలన్నారు. రాష్ట్రమంతటా అధిక సంఖ్యలో మొక్కలు నాటడం ద్వారా రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తయారు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో సామాజిక అటవీ విభాగం వారు జులై ఒకటి నుంచి నవంబరు 4వ తేదీ వరకూ రోజుకో నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నారని ప్రాంతీయ అటవీ మేనేజరు భరత్ కుమార్, సోషల్ ఫారెస్ట్రీ డీఎఫ్‌వో జీఏపీ ప్రసూన అన్నారు. ఇందులో భాగంగా శనివారం ప్రకృతి ఒడిలో ఒక రోజు కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మొక్కలు నాటాల్సిన ఆవశ్యకతను వివరించారు. వివిధ విభాగాల డీఎఫ్‌వోలు వెంకటేష్, నందని సలారియా, వి.ప్రభాకరరావు, ఎమ్.వి. ప్రసాదరావు, షరీఫ్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు ఎన్.దుర్గాకుమార్, ఆర్వీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక దివ్య విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు మంత్రి రాఘవరావు మొక్కలు పంపిణీ చేశారు. అందరితో వనం మనం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా దివ్య విద్యాసంస్థల డైరెక్టర్ బర్ల విజయ్ మంత్రి రాఘవరావును సత్కరించారు.


విద్యార్థులకు మొక్క అందజేస్తున్న మంత్రి రాఘవరావు